



# అక్షర రేఖ

తెలుగు దినపత్రిక

Simultaneously Published from Adilabad

RNI NO. TELTEL/2012/44706

శనివారం 6 డిసెంబర్ 2025 | Akshara Rekha Telugu Daily | వెల : రూ.2/- | సంపుటి : 13 | సంపుటి : 313 | పేజీలు : 8



## యువత రాజకీయ కక్షలకు

# బలికావొద్దు

### చదువుకున్నోళ్లకు ఇప్పుడే రాజకీయాలొద్దు

- సర్పంచ్, వార్డు ఎన్నికలంటూ డబ్బు, సమయం వృథా చేసుకోవద్దు
- ఉద్యోగాలు సాధించండి.. రాజకీయ కక్షలకు బలికావొద్దు
- కొనుక్కుంటే పదవులు రావు.. ప్రజల మనసు గెలిస్తేనే వరిస్తాయి
- రూ. 532.24 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన

వరంగల్

'ఊర్లలో సర్పంచ్, వార్డు ఎన్నికలని చదువుకున్న యువకులు సమయం వృథా చేసుకోకండి. రాజకీయాలు ఎప్పుడూ ఉంటాయి. రాజకీయాల్లో ఏదో ఒక పదవికి ఎప్పుడైనా పోటీ చేయవచ్చు. వయసు నిబంధనలేమీ ఉండవు. కానీ ప్రభుత్వ ఉద్యోగాలకు వయసు మీద పడితే అనర్హత వ స్తుంది. కాబట్టి మొట్టమొదట పోటీపడి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించండి. అవీ కాకపోతే ప్రైవేటు ఉద్యోగాలు మంచివి చేయండి. అప్పుడే మీరు, మీ కుటుంబాలు బాగుపడతాయి. మీ తల్లిదండ్రులు ఉపాధి హామీ కూలికి పోయి రూపాయి, రూపాయి కూడబెట్టి.. కష్టపడి మిమ్మల్ని పీజీలు, పీహెచ్‌డీలు చదివించింది మీరు పల్లెలకు వచ్చి రాజకీయ కక్షలకు బలికావడానికి కాదు. గ్రామాల్లో ఉన్న యువకులు గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి పోటీ చేయండి. కానీ డబ్బులు ఖర్చు చేయకండి. కొనుక్కుంటే పదవులు రావు. ప్రజల మనసు గెలిస్తే ఆటోమేటిక్‌గా వస్తాయి. అందుకు నేనే ఉదాహరణ'అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో శుక్రవారం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ప్రజాపాలన–ప్రజావిజయోత్సవ సభలో సీఎం రేవంత్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మధ్యాహ్నం 3:30 గంటలకు నర్సంపేటకు చేరుకున్న సీఎం రేవంత్.. మొత్తం రూ. 1,023 కోట్ల వివిధ అభివృద్ధి పనులకుగాను రూ. 532.24 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగిం చారు. ప్రభుత్వం భూములు ఇస్తదనో, ఆస్తులు పంచు తుందనో ప్రజలు ఆశలు పెట్టుకోవద్దని.. ఇంట్లో కొడుకో, బిడ్డో ఐఏఎస్ అయితే మీ భవిష్యత్ తరాలు మారతాయ ని చెప్పారు. త్వరలో 40 వేల ఉద్యోగాలకు

3

## మధ్య తరగతికీ ఇళ్లు..

# వచ్చే మార్చి నాటికి లక్ష



- చవకగా అందించేందుకు త్వరలో అఫర్డబుల్ హౌసింగ్ పాలసీ
- ఇందిరమ్మ రెండో విడతలో కూడా సొంత జాగా ఉన్నవారే పరిగణనలోకి..
- వచ్చే మార్చి నాటికి లక్ష ఇళ్ల గృహప్రవేశాలు... త్వరలో ఇందిరమ్మ అర్బన్ హౌసింగ్ పాలసీ

హైదరాబాద్

రాష్ట్రంలోని మధ్య తరగతి ప్రజల కోసం చవకగా ఇళ్లను నిర్మించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందని గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. లాభనష్టాల యోచనకు అతీతంగా ప్రభుత్వం దీన్ని చేపట్టనుందన్నారు. ఇందుకోసం అఫర్డబుల్ (సరసమైన) హౌసింగ్ పాలసీని రూపొందించనున్నట్టు వెల్లడించారు. ఈ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి ఔటర్ రింగు రోడ్డుకు నాలుగు వైపులా నాలుగు స్థలాలను గుర్తించామని, ఒక్కోచోట 8 వేల నుంచి 10 వేల వరకు ఇళ్లను నిర్మిస్తామని ప్రకటించారు. శుక్రవారం సచివాలయంలో గృహనిర్మాణ శాఖ రెండేళ్ల ప్రగతిపై ఆయన విలేకరులతో మాట్లాడారు. లీజులు చెల్లించని భూముల స్వాధీనం: 'గతంలో కాంగ్రెస్ - మిగతా2లో



## కావాలనే సంక్షోభం?

- ఉద్యోగులు రాసిన లేఖతో ఇండిగో యాజమాన్యంపై సందేహాలు
- సంక్షోభానికి కారకులు బాగానే ఉన్నారు
- ఫ్రంట్‌లైన్ ఉద్యోగులేమో ప్రయాణికుల ఆగ్రహాన్ని ఎదుర్కొంటున్నారు
- డీజీసీఏ నిబంధనలు అమల్లోకి రాగానే విమాన సర్వీసులు రద్దవడమేంటి?
- ఉద్యోగుల బాధ్యత లేదని ప్రకటించాలి
- లేఖలో ఇండిగో సిబ్బంది డిమాండ్
- డీజీసీఏ నిబంధనల అమలుకు వ్యవధి ఇచ్చినా ఏర్పాట్లు చేసుకోని ఇండిగో!
- దర్యాప్తునకు ఆదేశించిన కేంద్రం

3



## కేంద్రం ఏకపక్ష పోకడల ఫలితమిది

- ఇండిగో సంక్షోభంపై రాహుల్ వ్యాఖ్య
- 'ప్రతి రంగంలోనూ ఆరోగ్యకర మైన పోటీ ఉండాలే తప్ప, మ్యాచ్- ఫిక్సింగ్ ఏకపక్ష పోకడలు తగవు
- విమానాల ఆలస్యం, సర్వీసుల రద్దు తదితరాలతో సామాన్య భారతీయులు ఇందుకు మూల్యం చెల్లిస్తున్నారు'
- ఇద్దరు వ్యక్తులు పార్టీని నడుపుతున్నారు
- ఇద్దరే ప్రభు త్వాన్నీ నిర్వహిస్తున్నారు.

3



## జమిలికి అసెంబ్లీల ఆమోదం

# అవసరం లేదు!'

- జేపీసీ సభ్యులకు స్పష్టం చేసిన లా కమిషన్
- వచ్చే బడ్జెట్ సమావేశాల్లోనే జేపీసీ నివేదిక
- ఈ రాజ్యాంగ సవరణకు కనీసం 50 శాతం అసెంబ్లీలు ఆమోదించాల్సిన అవసరమేదీ లేదు
- జమిలి ఎన్నికల కోసం ప్రవేశపెట్టే ప్రతిపాదనలన్నీ రాజ్యాంగ పరిమితుల్లోనే ఉన్నాయి



# బలీయ బంధమే ధ్యేయం

- భగవద్గీత ప్రతిని పుతిన్‌కు కానుకగా ఇస్తున్న ప్రధాని మోదీ
- 23వ ఇండియా–రష్యా సదస్సులో కీలక అంశాలపై చర్చ
- ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయం
- ముఖ్యమైన రంగాల్లో పరస్పర సహకారం పెంపొందించుకోవాలని తీర్మానం
- ఉమ్మడి ప్రకటన విడుదల చేసిన మోదీ, పుతిన్

3

# 'రైజింగ్ విజన్ 2047'పై కసరత్తు

- 42 దేశాలు.. 1,686 మంది ప్రతినిధులు
- అమెరికా, యూకే, యూఏఈ తదితర దేశాల నుంచి రానున్న అతిథులు
- 26 సెషన్లలో 15 వ్యూహాత్మక రంగాల విజన్‌పై జరగనున్న చర్చలు... జీసీసీలతోపాటు పెట్టుబడులపై కీలక ప్రకటనలు
- మజుందార్ షా, పీవీ సింధు, రిషబ్‌శెట్టి సహా పలువురు ప్రముఖుల ప్రసంగాలు... ఏడీబీ, ప్రపంచ బ్యాంకు, కాన్సులేట్ల నుంచి హాజరుకానున్న వక్తలు



హైదరాబాద్

'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్–2025'మరో రెండు రోజుల్లో ప్రారంభం కానుండటంతో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు ముమ్మరం చేసింది. భారత్ ఫ్యూచర్ సిటీలో సదస్సు నిర్వహణ ఏర్పాట్లను ఆదివారంలోగా పూర్తి చేసేందుకు యంత్రాంగం సర్వశక్తులూ ఒడ్డుతోంది. ఈ సదస్సును అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం.. ఎక్కడా నిర్వహణ లోపం తలెత్తకుండా ఏర్పాట్లలో జాగ్రత్తలు తీసుకుంటోంది. రాష్ట్రాన్ని 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం సదస్సులో ఆవిష్కరించనున్న 'తెలంగాణ విజన్%–%2047 డాక్యుమెంట్'కు తుది మెరుగులు దిద్దుతోంది. మరోవైపు సదస్సులో పాల్గొనే వక్తలు, హాజరయ్యే ప్రతినిధుల జాబితా కూడా సిద్ధమైంది. సదస్సుకు 42 దేశాల నుంచి 1,686 ప్రతినిధులు హాజరు కానున్నారు. వారిలో 255 మంది

# రాజరాజేశ్వర దేవస్థానం ధర్మశాలకు నూతన టెండర్ నీ రద్దు చెయ్యాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం ఏ ఓ కి వినతిపత్రం సమర్పించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ సి ఎస్ రాజు

**జగిత్యాల, డిసెంబర్05, అక్షరరేఖ, కపిల్** జగిత్యాల లో డిసెంబర్ 05 శుక్రవారం రోజున భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలోఏ ఓ కి వినతిపత్రం అందజేశారు నాయకులు మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం ధర్మశాలకు సంబంధించిన 171 సర్వే నెంబర్లు రెండు ఎకరాల భూమిని అద్దెకు ఇచ్చుటకు దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల డిసెంబర్ 1న అనగా సోమవారము రోజున బహిరంగ వేలం నిర్వహించినారు. కరీంనగర్ రహదారికి ఆనుకొని ఉన్న ఈ స్థలంలో ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నందున ఇట్టి భూమికి అద్దె ద్వారా రూ. లక్షల్లో భారీ ఆదాయం వస్తున్నది. దేవాదాయ నిబంధనల ప్రకారం టెండర్ షెడ్యూల్ ను వారం ముందే అందరికి సమాచారం చేరవేసేలా ఏదైనా దినపత్రికలో ప్రకటించిన తర్వాత వారం రోజులకు టెండర్ నిర్వహించాలి. కానీ ఈ డిసెంబర్ నెల 01న టెండర్ నిర్వహించగా ఒక రోజు ముందు అనగా నవంబర్ 30వ తేదీన టెండర్ ప్రకటన దినపత్రికలో పబ్లిష్ చేశారు. దేవాదాయ శాఖ నిబంధనలకు పూర్తిగా విరుద్ధంగా ఈ టెండర్ నిర్వహించినందున ఇట్టి టెండర్ ని రద్దు చేయగలరాని మనవి చేశారు. అలాగే నిబంధనల ప్రకారం టెండరు నిర్వహించే విధంగా తగు చర్యలు తీసుకోగలరని కోరారుఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏ సి ఎస్ రాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపల్లి కాశీనాథం కార్యదర్శి సింగం గంగాధర్ సమరసత వేదిక జిల్లా అధ్యక్షులు చిట్ల గంగాధర్ పట్టణ అధ్యక్షుడు బొందుకూరి శ్రీనివాస్ చారి



వేముల దేవరాజం నరేందుల శ్రీనివాస్ కొత్తకొండ బాలన్న గాదాసు భూమన్న అను మల్ల భుజంగం బండారి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు

## జాతీయస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు గద్దల సిరి ఎంపిక

అభినందించిన కోచ్ ఓలేటి సాంబమూర్తి,
సాహితీ కళాశాల యాజమాన్యం
ఈనెల 25 నుండి చెన్నైలో జరగే జాతీయస్థాయి
స్కూల్ గేమ్స్ లో సిరి తన ప్రతిభను చాటనుంది




**ఖమ్మం, జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ డిసెంబర్ 5** తెలంగాణ రాష్ట్రం తరుపున జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ టేబుల్ టెన్నిస్ పోటీలకు ఖమ్మం సాహితీ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థిని గద్దల సిరి అత్యంత ప్రతిభను కనబరిచి శుక్రవారం జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది. ఈనెల 25వ తేదీ నుండి చెన్నై (తమిళనాడు) వేదికగా జరగనున్న ప్రతిష్టాత్మకమైన జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ లో సిరి తన ప్రతిభను చాటనుంది. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారిని గద్దల సిరి ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో నిత్యం సాధనలో తన ఆటతీరుతో జాతీయస్థాయి జట్టులో చోటు దక్కించుకోవడం ఖమ్మం జిల్లాకే గర్వకారణమని కోచ్ ఓలేటి సాంబమూర్తి అన్నారు. జాతీయస్థాయి పోటీలకు క్రీడాకారిని సిరి ఎంపిక కావడం పట్ల జిల్లా క్రీడా, యువజన అధికారి సునీల్ కుమార్ రెడ్డి, జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు బాలసాని విజయకుమార్, జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి యాస రామారావు, స్కూల్ గేమ్స్ అడ్వైజర్ సైదులు సిరిని అభినందించారు. టేబుల్ టెన్నిస్ క్రీడలో సిరిని అత్యుత్తమంగా తీర్చిదిద్దటంలో ఖమ్మం పటేల్ స్టేడియం టేబుల్ టెన్నిస్ కోచ్ సాంబమూర్తి చేసిన కృషి, టేబుల్ టెన్నిస్ క్రీడ పట్ల ఆయనకున్న అంకితభావాన్ని సిరి తల్లిదండ్రులు ప్రత్యేకంగా కొనియాడారు. ఆయన శిక్షణలోనే తమ కూతురు సిరి ఈ స్థాయికి చేరుకున్నదని కోచ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. క్రీడాకారిణి గద్దల సిరి మాట్లాడుతూ... జాతీయస్థాయిలో స్థానం సంపాదించడం నా కల అని, ఆడే అవకాశం రానే వచ్చిందన్నారు. ఇది ఒక గొప్ప గౌరవంగా భావిస్తానని, అందుకు మా కోచ్ సాంబమూర్తికి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. దీనికి కృషి, పట్టుదల, సరైన మార్గనిర్దేశం ఎంతో అవసరమన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో చక్కని ఇండోర్ స్టేడియం, క్రీడాకారుల పట్ల ఆశక్తి కలిగిన ప్రభుత్వ అధికారులు సునీల్ కుమార్ రెడ్డి, క్రీడాకారులకు తోడ్పాటును అందించే టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బాలసాని విజయ్ కుమార్, టేబుల్ టెన్నిస్ జిల్లా కార్యదర్శి ఓలేటి సాంబమూర్తి కోచ్ లు మాకు దొరకటం మా అదృష్టంగా భావిస్తున్నామని వారికి క్రీడాకారుల తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

## గ్రామపంచాయతీ సర్పంచ్ వార్డ్ మెంబర్ల ఎన్నికల నిర్వహణకు పటిష్ట భద్రత ఏర్పాటు...



**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, డిసెంబర్ 05(అక్షర రేఖా న్యూస్):** మెదక్ జిల్లా గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాకు కేటాయించబడ్డ సాధారణ పరిశీలకులు భారతీ లక్పతి నాయక్ మెదక్ విచ్చేసిన సందర్భంగా జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా పూల మొక్క అందించి కలవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.వి శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలో పటిష్ట భద్రత ఏర్పాటు చేసి ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహిస్తున్నట్లు వివరించారు.

# సిపిఎం బలపరిచిన అభ్యర్థిని గెలిపించండి



సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి

**జోగులాంబ గద్వాల, డిసెంబర్ 05 (అక్షర రేఖ) :** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ మండలం లింగనవాయి గ్రామం పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా ప్రియాంకను గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి గ్రామ ప్రజలను కోరారు.శుక్రవారం అలంపూర్ మండల పరిధిలోని క్యాతూర్ గ్రామపంచాయతీ నందు ఏర్పాటు చేసిన ఆర్ఓ కార్యాలయంలో లింగనవాయి గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా సిపిఎం బలపర్చిన ప్రియాంక నామినేషన్ వేశారు. గ్రామపంచాయతీ నందు మొత్తం 12 వార్డులు ఉండగా వార్డు సభ్యులుగా 8 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారు.వార్డు సభ్యులుగా నామినేషన్ వేసిన వారిలో 2వ వార్డ్ కు షేక్ కరీమున్, 4వ వార్డుకు టి. నరసింహ, 7వ వార్డుకు విజయభాస్కర్, 8వ వార్డుకు సురేష్ కుమార్, 9వ వార్డుకు జి.ఈదన్న, 10వ వార్డుకు మారెమ్మ, 11వ వార్డుకు రహీంభాష, 12వ వార్డుకు ఆలీ అక్బర్ నామినేషన్ వేశారు. నామినేషన్లు వేసిన అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ. వెంకటస్వామి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన ప్రియాంకను గెలిపించాలని,వార్డు సభ్యులుగా పోటీలో ఉన్న ఎనిమిది మంది అభ్యర్థులను వార్డు సభ్యులుగా గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గ్రామంలోని సిపిఎం నాయకులు నిరంతరం ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలపై, రైతులు,విద్యార్థులు,కార్మికుల సమస్యలపై పోరాటం చేస్తున్నారని గుర్తు చేశారు.గ్రామంలో సిసి రోడ్లు, వీధి దీపాలు,పారిశుద్ధ్య సమస్యలపై పోరాటాలు చేస్తూ అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం ద్వారా లింగనవాయి గ్రామంలోనీ అనేక సమస్యలు పరిష్కారమయ్యాయని అన్నారు.ఇప్పటికే గ్రామంలోని అన్ని వార్డుల్లో సిపిఎం బలపరిచిన అభ్యర్థులకు, నాయకులకు మద్దతు లభిస్తున్నట్లు తెలిపారు. తాము బలపరిచిన సర్పంచు, వార్డు సభ్యులను ఎన్నికలలో ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రేపల్లె దేవదాసు, స్థానిక నాయకులు సురేష్ కుమార్, హుస్సేన్ సాబ్, వెంకట్రాముడు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# పకడ్బందీగా పోలింగ్ సిబ్బంది రెండో విడత ర్యాండమైజేషన్ పూర్తి....

సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామ రావు
పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియలో జిల్లా కలెక్టర్ తో
కలిసి పాల్గొన్న సాధారణ ఎన్నికల పరిశీలకులు

**ఖమ్మం, జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ డిసెంబర్ -05** ఖమ్మం జిల్లాలో మొదటి విడత పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం పోలింగ్ సిబ్బంది కేటాయింపు కొరకు రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పకడ్బందీగా పూర్తి చేసామని సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామ రావు అన్నారు. సాధారణ ఎన్నికల పరిశీలకులు, కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లతో కలిసి పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామ రావు మాట్లాడుతూ నిబంధనల ప్రకారం పోలింగ్ సిబ్బంది రెండో విడత ర్యాండమైజేషన్ నిర్వహించి మండలాల వారీగా సిబ్బందిని కేటాయించడం జరిగిందని అన్నారు. 200 ఓటర్ల వరకు ఉన్న పోలింగ్ కేంద్రాలకు 1 పిఓ, 1 ఓపిఓ , 201 నుండి 400 ఓటర్ల వరకు ఉన్న పోలింగ్ కేంద్రాలకు 1 పిఓ, 2 ఓపిఓలు, 401 నుండి 650 ఓటర్ల వరకు ఉన్న పోలింగ్ కేంద్రాలకు 1 పిఓ, 3 ఓపిఓ లతో బృందాలు ఏర్పాటు చేసి రాష్ట్ర ఎలక్షన్ కమీషన్ కంప్యూటర్ సాఫ్ట్వేర్ ద్వారా ర్యాండమైజేషన్ చేసామని, అత్యవసర పరిస్థితుల్లో వినియోగించు కునేందుకు 20 శాతం సిబ్బందిని రిజర్వ్ లో ఉంచడం జరిగిందని, మొదటి విడతకు మొత్తం 1582 బృందాలను సిద్ధం చేశామని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి




మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ విజయవంతంగా నిర్వహించామని అన్నారు. మొదటి విడత ఎన్నికలు జరగనున్న 192 గ్రామ పంచాయతీలకు, 1740 వార్డులకు 20 శాతం సిబ్బంది రిజర్వ్ కలిపి 1899 పోలింగ్ అధికారులు, 2321 ఓపిఓ లను నియమించామని తెలిపారు. 235 పోలింగ్ కేంద్రాలలో ఉన్న 1740 పోలింగ్ స్టేషన్ లలో మొదటి విడత పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు అవసరమైన ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేశామని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు సిబ్బంది సకాలంలో హాజరయ్యే విధంగా చూడాలని ఆదేశించారు. ఈ ర్యాండమైజేషన్ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి టి. సునీల్ రెడ్డి, జిల్లా విద్యా శాఖ అధికారిణి చైతన్య జైని, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల నిఘాలలో రౌడీషీటర్లు. శాంతి భద్రతల పరిరక్షణ లక్ష్యం.

**మందమర్రి రూరల్ డిసెంబరు 5 (అక్షయ రేఖ ప్రతినిధి).** రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా, ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించేందుకు మందమర్రి సర్కిల్ పోలీసులు చర్యలు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా, మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి నేతృత్వంలో శుక్రవారం సర్కిల్ పరిధిలోని రౌడీషీటర్లందరినీ మందమర్రి సర్కిల్ ఆఫీస్ పిలిపించి కౌన్సెలింగ్ చేశారు.ఈ సందర్భంగా సీఐ శశిధర్ రెడ్డి రౌడీషీటర్లతో సమావేశమై, ఎన్నికల సమయంలో వారు తప్పనిసరిగా పాటించాల్సిన విధివిధానాలు గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల నేపథ్యంలో ఎవరైనా చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడినా, ప్రజలను బెదిరించినా, శాంతిభద్రతలకు భంగం కలిగించే ప్రయత్నం చేసినా ఉపేక్షించేది లేదు. అలాంటి వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. ఎన్నికలు



ముగిసే వరకు ప్రతి రౌడీషీటర్ పోలీస్ నిఘాలో ఉంటారు.ఎన్నికల ప్రక్రియ సజావుగా, ప్రశాంతంగా జరిగేందుకు అందరూ సహకరించాలి," అని గట్టిగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ఎస్సై రాజశేఖర్, కాశీపేట ఎస్ఐ ఆంజనేయులు, రామకృష్ణాపూర్ ఎస్సై రాజశేఖర్ ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సూర్య దన్వంతరి ఆలయంలో ఘనంగా కుంకుమార్చన



**జగిత్యాల టౌన్, డిసెంబర్05, అక్షర రేఖ, కపిల్** జగిత్యాల పట్టణము లోని చింతకుంట చెరువు సమీపంలో కోలువై ఉన్నశ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో 2025 డిసెంబర్ 05 శుక్రవారం రోజున మాతలచే మార్గశిర పాడ్యమి సందర్భంగా ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు అలాగే అమ్మ వారికి ముడుపు సమర్పించారు ఈ కార్యక్రమంలో మాతలు లలితా సహస్ర నామాల స్థోత్ర పారాయణం చేసారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు.కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించి బహుకరించడం జరిగినది. తదనంతరం అమ్మ వారికి ముడుపులు కట్టారు. ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస్, మహిళా సమితి సభ్యులు వొడ్నాల లత, శ్రీనిజ, త్రివేణి, కమలి, హర్షిని, రుచిత, నీరజ, ఉషా రాణి, రమ్య, సన్నిహిత, అర్చకులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను కన్న బిడ్డలాగా చూసుకుంటున్న కార్తిక్

**జగిత్యాల టౌన్, డిసెంబర్ 05, అక్షర రేఖ, కపిల్** జగిత్యాల రూరల్ మండలం లింగంపేట గ్రామంలో నిరుపేద కుటుంబంలో జన్మించిన కార్తీక్ తన తల్లిదండ్రులకు ఆరోగ్యం సరిగ్గా లేక అన్నిపనులు చేస్తున్న కార్తీక్ దీన గాధ కార్తీక్ తల్లి మతిస్థిమితం లేక , పక్షవాతంతో బాధపడుతున్న తండ్రి వుండటం వల్ల వారి ఇద్దరిని కంటికి రెప్పలా కపడుకుంటున్నాడు తల్లిదండ్రులకు అన్ని తానై వారిని




కపాడుకుంటున్నాడు వివరల్లోకి వెళ్ళితే కార్తీక్ ఒక నిరుపేద కుటుంభం లో జన్మిచి రెక్కాడితే కానీ డోక్కాడని పరిస్థితిలో వారికి సేవలు చేస్తున్నాడు తానూ పెళ్లి చేసుకుంటే వచ్చే అమ్మాయి సేవ చేస్తుందో లేదో అని తను పెళ్లి చేసుకోకుండా తన తల్లిని తన తండ్రిని కన్న బిడ్డల వలె చూసుకుంటున్న కార్తీక్, ఇతని యొక్క పేదరికం చూసి జగిత్యాల పట్టణానికి చెందిన కొందరు ముందుకు వచ్చి వారికి 2025 డిసెంబర్ 05 శుక్రవారంరోజున మూడు నెలలకు సరిపడే సరుకులు అందజేసినారు ఈ కార్యక్రమంలో ఎలిమిల్లి సత్తయ్య , బొల్లం పాపన్న , పుల్లూరి వెంకన్న గారు, శ్రీ పల్లెర్ల రాజేందర్ , వుత్తూరి మారుతి , గుండ నరేష్ , యాంసాని సంతోష్ , రాజేశుని ఈశ్వరయ్య గారు, బోనగిరి జగన్ , నాగమల్ల శ్రీనివాస్ , దాస రామకృష్ణ , బట్టు నవీన్ , మణి సాయి ట్రేడర్స్ , బొడ్ల రమేష్ పాల్గొన్నారు..

## క్షయ నిర్ధారణ పరీక్షలు వినియోగించుకోవాలి

౹జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్.



**జగిత్యాల, డిసెంబర్ 05, అక్షర రేఖ , కపిల్** జగిత్యాల గాంధీనగర్ అర్బన్ ఆరోగ్య కేంద్రంలో2025 డిసెంబర్ 05 శుక్రవారం రోజున క్షయ వ్యాధి నిర్ధారణ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ క్షయ నిర్ధారణ పరీక్షలను వినియోగించుకోవాలని కోరారు.ఈ సందర్భంగా 53 మందికి మొబైల్ ఎక్స్ రే పరీక్షలు చేశారు.మానవులకు ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం, జ్వరం, దగ్గు లక్షణాలు వెంటనే పరీక్షలు చేయించుకోవాలి అన్నారు వైద్య పరీక్షలు లో ఒక వేళ వ్యాధి నిర్ధారణ అయితే వాటికి తగ్గేందుకు మందులు వాడాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి కృష్ణకుమారి, పిఏ ఛ్ఎం వేణుగోపాల్, శ్రీనివాస్, సూపెర్వైసర్ మనకిడి శ్రీనివాస్ రేడియోగ్రాఫర్స్ రాజీవ్, షాబొద్దీన్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గొల్లపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన కుంభర్కర్ రాజ్యలక్ష్మి అరుణ్.

గ్రామపంచాయితీని ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దడమే నా ధ్యేయం
కుంభర్కర్ రాజ్యలక్ష్మి అరుణ్. సర్పంచ్ అభ్యర్థి గొల్లపల్లి



**జగిత్యాల, డిసెంబర్05, అక్షర రేఖ రిపోర్టర్ కపిల్** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నిక నేపథ్యంలో గొల్లపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి కుంభర్కర్ రాజ్యలక్ష్మి అరుణ్ కుమార్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా రాజ్యలక్ష్మి మాట్లాడుతూ సర్పంచ్ గా తనకి అవకాశం కల్పించాలని గ్రామ ప్రజలని కోరారు.తాను సర్పంచ్ గా గెలిస్తే ప్రజా శ్రేయస్సు కోసం పనిచేస్తా అని స్థానికంగా తాను ప్రజల్లోనే ఉంటూ గ్రామ యువత సమక్షంలో అభివృద్ధి పనులు చేపడతాను గ్రామంలో ఇండ్లు లేని పేద వారికీ ఇండ్ల నిర్మాణాలకు కావాల్సిన నిధులు వచ్చేలా చూస్తానని , గ్రామంలో సమస్యలు త్రాగునీరు,రోడ్లు మరియు మురికి కాలువలు మరియు గొల్లపల్లి కీ వైకుంఠ ధామం పరిష్కారం ఏర్పాటు మరిన్ని సమస్యలు ఉన్న వాటిని పరిష్కరించేలా తగు చర్యలు తీసుకొంటాను అని నిత్యం ప్రజలంద్యలో ఉంటూ గ్రామంలో అభివృద్ధి పనులు చేస్తూ గ్రామ ప్రజలకి సంక్షేమ పథకాలు అందేలా చేస్తూ గ్రామంలోని సమస్యలని పరిష్కారం చేస్తూ మన గ్రామ పంచాయతీని ఉత్తమ గ్రామ పంచాయతీ గా తీర్చిదిద్దుతాను అని అన్నారు.గ్రామంలోని ప్రజలు మరియు యువత నాకు మద్దతుగా నిలిచి ఈ ఎన్నికలో తనకి ఓటు వేసి సర్పంచ్ గా ఎన్నుకోవాలని కుంభర్కర్ రాజ్యలక్ష్మి అరుణ్ ప్రజలందరిని కోరడం జరిగింది

# సైనిక అమర వీరుల కుటుంబాల కోసం ప్రతి పౌరుడు చేతులు కలపాలి...

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

సైనిక సంక్షేమం కోసం అందించే సహాయం ఎప్పటికీ మరువలేని సేవ

జిల్లా ప్రజలంతా ఉదారంగా సహకరించాలని పిలుపునిస్తూ..

ఫ్లాగ్ డే ఫండ్‌కు తనవంతు విరాళం అందించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం, జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ డిసెంబర్ -05** మన దేశం నేడు శాంతి, భద్రతలతో ముందుకు సాగుతున్నదంటే, అది సైనికుల త్యాగం వల్లే సాధ్యమవుతుందని, సైనిక అమరవీరుల కుటుంబాలను ఆదుకోవడం మనందరి నైతిక బాధ్యత అని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. దేశ రక్షణలో ప్రాణత్యాగం చేసిన సైనికుల కుటుంబాల సంక్షేమం కోసం సేకరించే సాయుధ దళాల పతాక దినోత్సవం నిధికి శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో, జిల్లా కలెక్టర్, దేశభక్తి చిహ్నమైన రిబ్బన్ ఫ్లాగ్ ను స్వీకరించి తన వంతు విరాళాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ దేశ సరిహద్దుల్లో విధులు నిర్వర్తిస్తూ ప్రాణత్యాగం చేస్తున్న సైనికుల కుటుంబాల సంక్షేమం కోసం నిర్వహించే ఫ్లాగ్ డే ఫండ్ సేకరణ కు స్వచ్ఛందంగా ప్రజలు సహకరించాలని అన్నారు. సైనికులు దేశం కోసం ప్రాణాలను అర్పించినప్పుడు, వారి కుటుంబాలు కష్టాల్లో పడకుండా చూడటం ప్రతి పౌరుడి కర్తవ్యమూ కావాలన్నారు. మనం ఇచ్చే చిన్న సహాయం ఒక సైనికుని కుటుంబానికి ఆశగా మారుతుందని, సామర్థ్యాన్ని బట్టి ఎంతైనా ఈ నిధికి అందించాలని కోరారు. సాయుధ దళాల పతాక దినోత్సవం నిధి పూర్తిగా అమరవీరుల కుటుంబాలు, విధి నిర్వహణలో గాయపడ్డ జవాన్లు, వికలాంగులైన రిటైర్డ్ సైనికులు, వృద్ధ సైనికుల సంక్షేమ కార్యక్రమాలకు పారదర్శకంగా వినియోగించబడతాయని తెలిపారు. విద్యా, వైద్య సహాయం, పింఛన్లు, పునరావాస చర్యలు మొదలైన కార్యక్రమాల్లో ఈ నిధులు కీలక పాత్ర పోషిస్తాయి అని కలెక్టర్ వివరించారు. జిల్లాలోని ప్రభుత్వ శాఖలు, విద్యాసంస్థలు, వ్యాపారులు, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు, సాధారణ ప్రజలు ఫ్లాగ్ డే ఫండ్ కార్యక్రమానికి విస్తృతంగా సహకరించాలని కోరారు. గ్రామ, మండల స్థాయిలో కూడా అధికారులు ప్రజల్లో అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. అమరవీరుల కుటుంబాల కోసం అందించే సహాయం ఎప్పటికీ మరువలేని సేవ అని,



ఇది మనం అందించే వారి త్యాగానికి కృతజ్ఞత అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ అధికారి యం. చంద్రశేఖర్, ఇసిహెచ్ఎస్ ఓఐసి వింగ్ కమాండర్ సురేంద్ర, ఎస్. అనూష, కళావాసు, వీరబాబు, సాయికుమార్ మాజీ సైనిక సంక్షేమ సంఘ అధ్యక్షులు సుభాని, కృష్ణమూర్తి, మాజీ సైనికులు గోపాల రావు, ఎస్ యం అరుణ్, హనుమంత రావు, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

: జిల్లా ఎస్పి. డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్



**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, డిసెంబర్ 05 (అక్షర రేఖా న్యూస్):** మూడో విడత చివరి రోజు స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ ప్రక్రియను దృష్టిలో ఉంచుకుని పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్టు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ తెలిపారు. మూడో విడతలో భాగంగా నామినేషన్ ప్రక్రియ జరుగుతున్న గ్రామ పంచాయతీలు, వార్డుల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టినట్టు చెప్పారు. కొల్చారం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ స్వయంగా పరిశీలించారు. నామినేషన్ కేంద్రాల వద్ద 100 మీటర్ల పరిధిలో నిబంధనలు అమల్లో ఉంటాయని, కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలులో ఉందని ఆయన తెలిపారు. ఎన్నికల సమయంలో అనవసర గొడవలు, అవాంఛనీయ చర్యలకు పాల్పడే వ్యక్తులపై ఎన్నికల నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. అభ్యర్థులు మరియు వారి అనుయాయులు ఎన్నికల ప్రవర్తనా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారి వెంట ఎస్పి ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి, కూల్చారం ఎసై హమ్మద్ మోహినొద్దీన్, సిబ్బంది ఉన్నారు.

## ప్రతి ఒక్క ఎన్నికల సిబ్బందికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం కల్పించాలి


: అదనపు కలెక్టర్ నగేష్



**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, డిసెంబర్ 05(అక్షర రేఖా న్యూస్):** శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయ అదనపు కలెక్టర్ ఛాంబర్ లో గ్రామపంచాయతీ ఎన్నికల నోడల్ అధికారులతో వారికి కేటాయించిన విధులు సమర్థ నిర్వహణకు తగు సూచనలు సలహాలు అందించారు. జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల పోస్టల్ బ్యాలెట్ వచ్చిన ప్రతి దరఖాస్తు పరిశీలించి తప్పని సరిగా అర్హులకు పోస్టల్ బ్యాలెట్ అందించాలని, ప్రతి గ్రామం, మండలాల వారీగా వివరాలు సేకరించి సంబంధిత రిటర్నింగ్ అధికారులు పోస్టల్ బ్యాలెట్ జారీ చేసేలా చూడాలని అన్నారు. మొదటి విడత పోలింగ్ జరిగే గ్రామాల్లో ఓటు హక్కు ఉండి ఎన్నికలు విధులు నిర్వహించే సిబ్బంది డిసెంబర్ 8 నాడు, రెండో విడత వారికి 12 నాడు, మూడో విడత వారికి 15 నాడు ఫెసిలిటేషన్ కేంద్రాల్లో పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసేలా ఆదేశాలు జారీ చేయాలని అదనపు కలెక్టర్ కాస్టింగ్, సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాల వద్ద మైక్రో అబ్జర్వర్ నియామకం చేయాలని సూచించారు. పోలింగ్ నిర్వహణకు సంబంధించి రిటర్నింగ్ అధికారులకు సిబ్బందికి సంబంధించిన రవాణా సౌకర్యం ఏర్పాటు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ విధి నిర్వహణ, మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ విధి విధానాలు, సమావేశంలో డిఆర్ఓ భుజంగరావు,జెడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, డిపిఓ యాదయ్య, జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్, పౌరసరఫరాల అధికారి నిత్యానంద్ ,సైన్స్ అధికారి రాజిరెడ్డి జిల్లా రవాణా అధికారి వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు గద్దల సిరి ఎంపిక





అభినందించిన కోచ్ ఓలేటి సాంబమూర్తి,

సాహితీ కళాశాల యాజమాన్యం

ఈనెల 25 నుండి చెన్నైలో జరగే జాతీయస్థాయి

స్కూల్ గేమ్స్ లో సిరి తన ప్రతిభను చాటనుంది

**కమ్మరెడ్డి జిల్లా ప్రతినిధి హెూబిల్ రెడ్డి అక్షర రేఖ న్యూస్ డిసెంబర్ 5** తెలంగాణ రాష్ట్రం తరుపున జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ టేబుల్ టెన్నిస్ పోటీలకు ఖమ్మం సాహితీ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థిని గద్దల సిరి అత్యంత ప్రతిభను కనబరిచి శుక్రవారం జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది. ఈనెల 25వ తేదీ నుండి చెన్నై వేదికగా జరగనున్న ప్రతిష్టాత్మకమైన జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ లో సిరి తన ప్రతిభను చాటనుంది. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారిని గద్దల సిరి ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో నిత్యం సాధనలో తన ఆటతీరుతో జాతీయస్థాయి జట్టులో చోటు దక్కించుకోవడం ఖమ్మం జిల్లాకే గర్వకారణమని కోచ్ ఓలేటి సాంబమూర్తి అన్నారు. జాతీయస్థాయి పోటీలకు క్రీడాకారిని సిరి ఎంపిక కావడం పట్ల జిల్లా క్రీడా, యువజన అధికారి సునీల్ కుమార్ రెడ్డి, జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు బాలసాని విజయకుమార్, జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి యాస రామారావు, స్కూల్ గేమ్స్ అడ్వైజర్ సైదులు సిరిని అభినందించారు. టేబుల్ టెన్నిస్ క్రీడలో సిరిని అత్యుత్తమంగా తీర్చిదిద్దటంలోకామారెడ్డి పటేల్ స్టేడియం టేబుల్ టెన్నిస్ కోచ్ సాంబమూర్తి చేసిన కృషి, టేబుల్ టెన్నిస్ క్రీడ పట్ల ఆయనకున్న అంకితభావాన్ని సిరి తల్లిదండ్రులు ప్రత్యేకంగా కొనియాడారు. ఆయన శిక్షణలోనే తమ కూతురు సిరి ఈ స్థాయికి చేరుకున్నదని కోచ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. క్రీడాకారిణి గద్దల సిరి మాట్లాడుతూ... జాతీయస్థాయిలో స్థానం సంపాదించడం నా కల అని, ఆదే అవకాశం రానే వచ్చిందన్నారు. ఇది ఒక గొప్ప గౌరవంగా భావిస్తానని, అందుకు మా కోచ్ సాంబమూర్తికి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. దీనికి కృషి, పట్టుదల, సరైన మార్గనిర్దేశం ఎంతో అవసరమన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో చక్కని ఇండోర్ స్టేడియం, క్రీడాకారుల పట్ల ఆశక్తి కలిగిన ప్రభుత్వ అధికారులు సునీల్ కుమార్ రెడ్డి, క్రీడాకారులకు తోడ్పాటును అందించే టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బాలసాని విజయ్ కుమార్, టేబుల్ టెన్నిస్ జిల్లా కార్యదర్శి ఓలేటి సాంబమూర్తి కోచ్ లు మాకు దొరకటం మా అదృష్టంగా భావిస్తున్నామని వారికి క్రీడాకారుల తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

# డిజిటల్ హింస నిర్మూలన థీమ్‌తో విద్యార్థులకు అవగాహన

అదనపు ఎస్పీ ఎస్. మహేందర్




**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, డిసెంబర్ 05 (అక్షర రేఖా న్యూస్):** గురువారం మెదక్ మహిళా భద్రతా విభాగం అదనపు డీజీపీ గారి ఆదేశాల మేరకు, మెదక్ బాయ్స్ జూనియర్ కళాశాలలో సైబర్ క్రైమ్ భరోసా సిబ్బందిచే నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ శ్రీ ఎస్. మహేందర్ గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మహిళలపై లింగ ఆధారిత హింస నిర్మూలన కోసం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న 16-రోజుల కార్యక్రమంలో భాగంగానే ఈ సదస్సు ఏర్పాటు చేసినట్లు అదనపు ఎస్పీ గారు పేర్కొన్నారు. ఈ ఏడాది ప్రత్యేకంగా నిర్ణయించిన 'డిజిటల్ హింస నిర్మూలన' థీమ్‌ను దృష్టిలో ఉంచుకుని, విద్యార్థులకు డిజిటల్ భద్రత, బాధ్యతాయుత ఆన్‌లైన్ ప్రవర్తనపై విస్తృతమైన అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. సోషల్ మీడియా మరియు డిజిటల్ వేదికలపై మహిళలు, పిల్లలు ఎదుర్కొనే ప్రమాదాలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో, ఇటువంటి అవగాహన కార్యక్రమాలు అత్యంత కీలకమని అదనపు ఎస్పీ గారు అన్నారు. ఆన్‌లైన్ హరాస్మెంట్, సైబర్ మోసాలు, లైంగిక దోపిడీ, అసభ్యకర కంటెంట్ ప్రాచుర్యం, ఇంపర్సనేషన్, స్టాకింగ్, ట్రాకింగ్, ఫోటో మోర్ఫింగ్, వ్యక్తిగత సమాచార దుర్వినియోగం, డిజిటల్ బ్లాక్‌మెయిల్ వంటి పలు రకాల సైబర్ నేరాల గురించి విద్యార్థులకు వివరించారు. డిజిటల్ హింసను నివారించడంలో చట్టపరమైన అవగాహన, ముందస్తు జాగ్రత్తలు, సురక్షిత డిజిటల్ ప్రవర్తన అత్యంత అవసరమని అదనపు ఎస్పీ గారు సూచించారు. ఆన్‌లైన్‌లో ఏవైనా అనుమానాస్పద చర్యలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని విద్యార్థులకు సూచించారు. మహిళలు మరియు పిల్లల భద్రత కోసం సాంకేతిక పరిజ్ఞానాన్ని సానుకూల దిశలో వినియోగించడం ప్రతి పౌరుడి బాధ్యత అని, ప్రతి విద్యార్థి కనీసం మరో ముగ్గురికి ఈ అవగాహనను పంచాలని అదనపు ఎస్పీ మహేందర్ గారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మెదక్ సైబర్ క్రైమ్ డియస్పి సుభాష్ చంద్ర బోస్, జూనియర్ కళాశాలలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ మలయ్య, బాయ్స్ స్కూల్ ప్రిన్సిపాల్ మలేష్, మెదక్ టౌన్ ఎసై అమర్, భరోసా ఎసై సూచిత, భరోసా కోఆర్డినేటర్ సౌమ్య, భరోసా లీగల్ అడ్వైసర్ శ్వేతా, సైబర్ క్రైమ్ సిబ్బంది, సయ్యద్, సతీష్, సాయి కిరణ్, పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



**జగిత్యాల టౌన్, డిసెంబర్05, అక్షర రేఖ, రిపోర్టర్ కపిల్** జగిత్యాల పట్టణం లోని 34,35,44 వార్డులకు సంబంధించి 26 లక్షలతో టవర్ నుండి గీతాభవన్ రోడ్డులో చేపట్టనున్న బిటి రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ .ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం అడువల జ్యోతి లక్ష్మణ్ ,గోలి శ్రీనివాస్ కమిషనర్ స్పందన,డి ఈ ఆనంద్,ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు ఊటూరి నవీన్, గట్టు సతీష్ మాజీ కౌన్సిలర్, పిట్ట ధర్మరాజు బాలేశంకర్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ అవార్డుకు నటరాజ్ ఎంపిక



Bharath centre for Vocational Training
(An ISO 9001 : 2016 Certified Institution)
P.R.S. Complex, Srinivasa Nagar, Kovilpatti - 2. Tuticorin Dist. Tamilnadu.
Ph : 099946 69307 | 094426 98566
www.bcvt.org

Dr.B.R.AMBEDKAR INTERNATIONAL AWARD APPROVAL LETTER

To, 5-12-2025

Dr.BODANAPU NATRAJ,
(Art in Folk Singer)
Allipur, Karim Nagar, Andhra Pradesh - State
(AADHRAR CARD BASED)

Sub: Approval: Dr.B.R.AMBEDKAR INTERNATIONAL AWARD – 2025.

Dear: Dr.BODANAPU NATRAJ,

Congratulations!

We fell very happy to inform you that application for Dr.B.R.Ambedkar International Award – 2025 is hereby approved by the scrutinizing authority of University of Tolosa – Mexico. (America) We are very proud to offer this award for your extraordinary achievement in your career. We hope this award will help to do more social activities for your society and for your country.

Best Regards,

Ln.Dr.V.Kattabomman
University of Tolosa – Mexico,
Country Director – India.

Signature
DR.KAITHI SHANKR, STATE CO ORDINATOR

**జగిత్యాల, డిసెంబర్05,అక్షరరేఖ, కపిల్** జగిత్యాల జిల్లా రాయికల్ ముఖ్నలం అల్లీపూర్ గ్రామానికి చెందిన బోదనపు నటరాజ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ అవార్డు 2025 కి ఎంపికయ్యాడు. గత 30 సంవత్సరాలుగా కళా రంగంలో మూడు వేలకు పైగా వేదికల పైన తన ఆటపాటలతో అలరించి జానపద కళాకారునిగా మంచి గుర్తింపు పొందాడు. నటరాజ్ చేసిన సేవలను గుర్తించి పలు సంస్థలు పలు అవార్డులతో సత్కరించాయి. గత సంవత్సరం ఎం.బి.ఆర్ యూనివర్సిటీ నుండి గౌరవ డాక్టరేట్ ను కూడా పొందాడు. నేడు అమెరికాలోని మెక్సికోలో టోలోసా యూనివర్సిటీ నుండి డాక్టర్ బి.ఆర్ ఇంటర్నేషనల్ అవార్డును ఈ నెల 14వ తేదీన మహారాష్ట్రలోని ఔరంగాబాద్ శింభాజినగర్ లో ప్రముఖ అతిథుల మధ్య ఈ అవార్డును స్వీకరించనున్నాడు. అవార్డును అందుకోబోతున్న నటరాజ్ ను కళాకారులు, గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు. ఇలాంటి ప్రత్యేక అవార్డులను మరెన్నో పొందాలని వారు కోరారు.

## ఎంపీపీ ఎస్ పెగడపల్లి పాఠశాలలో బెంచీలు కుర్చీల విరాళం.



**డిసెంబర్ 5. తాండూర్ (అక్షయ రేఖ ప్రతినిధి)** మంచిర్యాల జిల్లా తాండూరు మండలం ఎంపీపీ ఎస్ పెగడపల్లి పాఠశాల ఉపాధ్యాయురాలు సిరిపురం సుజాత తండ్రి స్వర్గీయ చిన్నయ్య జ్ఞాపకార్థం తనయుడైన సిరిపురం సత్యనారాయణ 22 వేల విలువ కలిగిన బెంచీలు కుర్చీలు విద్యార్థుల సౌకర్యార్థం విరాళంగా శుక్రవారం అందించడం జరిగింది. ఇట్టి విరాళానికి విద్యార్థులు తల్లిదండ్రులు సత్యనారాయణ, ఉపాధ్యాయుల పట్ల ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా కాంప్లెక్స్ హెచ్ఎం దుర్గం శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి చెందాలంటే తల్లిదండ్రుల బాధ్యత ఎంతో అవసరమని ఇలాగే పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కాంప్లెక్స్ హెచ్ఎం దుర్గం శ్రీనివాస్, సిరిపురం గంగమ్మ, ఉపాధ్యాయురాలు సుజాత, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలకు జ్యోతిస్కూల్ విద్యార్థిని




**జగిత్యాల, డిసెంబర్05, అక్షర రేఖ, రిపోర్టర్ కపిల్** జగిత్యాల పట్టణంలోని జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీ కి చెందిన 3 వ తరగతి విద్యార్థిని అవంతిక నవంబర్ 30 న మంచిర్యాల జిల్లాలో అస్మిత ఖేలో ఇండియా కిక్ బాక్సింగ్ లీగ్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఈ డిసెంబర్ నెల 6 7 వ తేదీలలో సంగారెడ్డి లో జరిగే అస్మిత ఖేలో ఇండియా రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలకు ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంలో పాఠశాల డైరెక్టర్ బియ్యాల హరి చరణ్ రావు విద్యార్థిని అభినందించి రాష్ట్ర స్థాయి లో ఉత్తమ ప్రతిభ కనబరిచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ బియ్యాల హరి చరణ్ రావు, శ్రీధర్ రావు, మౌనిక రావు, అజిత, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు టౌన్ 3 సెక్షన్ విద్యుత్ సరఫరా నిలిపివేత



**జగిత్యాల, డిసెంబర్05, అక్షరరేఖ, కపిల్** జగిత్యాల పట్టణము లో 11 కేవి గాంధీ నగర్ ఫీడార్ పై చెట్ల కొమ్మల తీసివేసే కారణముగా ఈ క్రింది ఏరియాలలో నేడు 2025 డిసెంబర్06 శనివారం రోజున తీన్ కని చౌరస్తా,పెద్ద మసీదు, కటికే వాడ ,మంచి నీళ్ళ బావి,ఇస్లాం పుర, గాంధీనగర్, తెనుగువాడ, దగ్గులమ్మ గుడి, ఉస్మాన్ పుర, మహబూబ్, రహ్మత్ పుర, జెండా మహిళ, ప్యారా బాయ్, గోరేమియా, ఖిలాగడ్డ, తులసినగర్ ఏరియాలో విద్యుత్ సరఫరా లో ఉదయం9:30 గంటల నుండి 11:30 గంటల వరకు అంతరాయం ఏర్పడుతుంది. కావున వినియోగదారులు గమనించి సహకరించ గలరు అని కె . గంగారం డివిజనల్ ఇంజినీర్. జగిత్యాల వారు తెలిపారు కావున విద్యుత్ వినియోగదారులు సహరించగలరని కోరారు

# ముగిసిన స్థానిక వెస్లీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఇన్స్పైర్, సైన్స్ ఫెయిర్ కార్యక్రమం..

**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, డిసెంబర్ 05(అక్షర రేఖా న్యూస్)బీ** స్థానిక వెస్లీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఇన్స్పైర్, సైన్స్ ఫెయిర్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నగేష్ అదనపు కలెక్టర్, అదనపు ఎస్పీ మహేందర్ జిల్లా విద్యాశాఖ అధికారి విజయ, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని వారి తరగతి గదులలో బోధిస్తున్నటువంటి విజ్ఞాన శాస్త్రాన్ని వంట పట్టించుకోని బయటి ప్రపంచాన్ని ఆ దృక్పథంతో గమనించి, వారు నేర్చుకున్న శాస్త్రీయ అంశాలను నిజ జీవితానికి అనవయించుకొని, వినూత్నంగా ఆలోచించి కొత్త కొత్త ఆవిష్కరణలకు బీజం వెయ్యాలని సూచించారు. ఈసారి విజేతలుగా నిలువని విద్యార్థులందరూ వచ్చే సంవత్సరం ఇదే కార్యక్రమానికి మరింత మెరుగుగా ప్రాజెక్టు తీసుకొని రావాలని, వచ్చేసారి విజేతలుగా నిలవాలి అని అన్నారు. విజేతలందరికీ ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు పాల్గొన్న విద్యార్థులందరికీ ఆశీస్సులు అందించారు. అలాగే ఈ కార్యక్రమ నిర్వహణకు కృషిచేసిన కార్యాలయ సిబ్బందిని వివిధ కమిటీల కన్వీనర్లను కో కన్వీనర్లను మరియు ఉపాధ్యాయ సంఘం బాధ్యులను ఆతిథ్యం ఇచ్చినందుకు వెస్లీ ఉన్నత పాఠశాల సిబ్బందిని యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమం ముగింపు సమావేశం లో మొత్తం 50 మంది విజేతలకు ముఖ్య అతిధి సర్టిఫికెట్ మరియు శీల్డులు అందించారు. ఇందులో సైన్స్ ఫెయిర్ 7 సబ్ థీమ్స్ లో జూనియర్, సీనియర్ విభాగాల్లో మొదటి రెండో మూడవ బహుమతులు మరియు ఇన్స్పైర్ లో 5 రాష్ట్ర స్థాయి ఎంపికలు, సెమినార్ విభాగం లో మొదటి, రెండెవ మూడవ, తయారీలో మొదటి, రెండవ బహుమతులు ఉన్నాయి. పాల్గొన్న అందరికి ( విద్యార్థులు, గైడ్ టీచర్లు ) పార్టిసిపేషన్ సర్టిఫికెట్స్



అందచేయ్యటం జరిగింది. మొదటి స్థానం పొందిన విజేతలు రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొంటారు ఈ కార్యక్రమంలో సీఈఓ జిల్లా పరిషత్ ఎల్లయ్య డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు మండల విద్యాధికారులు పాల్గొన్నారు

## మండలాల్లో నామినేషన్ స్వీకరణ కేంద్రాలను తనిఖీ చేసిన ఎన్నికల సాదారణ పరిశీలకులు భారతి లక్పతి నాయక్ ..



**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, డిసెంబర్ 05(అక్షర రేఖా న్యూస్):** శుక్రవారము కూల్చారం మండల కేంద్రంలో ఉన్న ఎంపీడీవో కార్యాలయంలో ఎన్నికల నామినేషన్ ల ప్రక్రియ ను పరిశీలించారు. ఎన్నికలను పురస్కరించుకుని గ్రామ పంచాయతీలో నిర్వహిస్తున్న నామినేషన్ల స్వికరణ కేంద్రాలను పరిశీలించారు. సర్పంచ్, వార్డు స్థానాల ఎన్నిక కోసం జారీ చేసిన నోటిఫికేషన్ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించాలని సూచించారు. నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ను పరిశీలించారు. అవసరమైన వారికి హెల్ప్ డెస్క్ ద్వార సహాయ సహకారాలు అందించాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ, నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వహించాలని, విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి తప్పకుండా అమలయ్యేలా చూడాలని, నిర్ణీత గడువు లోపల నామినేషన్ లు స్వీకరించేందుకు టోకెన్లు జారీ చేయాలని అధికారులకు సూచించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఖర్చుల వివరాలపై పూర్తి అవగాహన కలిపించాలన్నారు. వ్యయ పరిమితిని పక్కాగా లెక్కించేలా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు కొత్త బ్యాంకు అకౌంట్ ద్వారానే ఎన్నికల లావాదేవీలు నిర్వహించాల్సి ఉంటుందని సూచించారు. ఆమె వెంట సంబంధిత అధికారులు , తదితరులు ఉన్నారు.

## గుండేపూడి పుల్లమ్మ దశదిన కర్మ కార్యక్రమం లో పాల్గొని నివాళ్లు అర్పించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ డిసెంబర్ 5** ఆదివారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి లోని వరంగల్ క్రాస్ రోడ్ 28 వ వార్డు కి చెందిన గుండేపూడి పుల్లమ్మ దశదిన కర్మ కార్యక్రమం లో పాల్గొని వారి చిత్రపటానికి పూలు వేసి ఘన నివాళులు అర్పించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.ఈ సందర్బంగా వారితో పాటు ఏదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు వెంపటి వెంకన్న, కేసిరెడ్డి సురేష్ రెడ్డి,భాస్కర్ ,భద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

## మూడవ విడత గ్రామ పంచాయితీ నామినేషన్ల కేంద్రాన్ని పరిశీలించిన అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి

**జగిత్యాల :** మూడవ విడత సర్పంచ్ ఎన్నికల నామినేషన్ల సందర్భంగా గొల్లపల్లి మండలంలోని గుంజపడుగు, చిలువకోడూర్ ఇబ్రహీంనగర్ గ్రామంలోని సర్పంచి ఎన్నికల అభ్యర్థుల నామినేషన్ కేంద్రాన్ని సందర్శించి,బద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. నామినేషన్ కేంద్రాల వద్ద ఉన్న పోలీసు సిబ్బందికి ఎన్నికల నిబంధనల ప్రకారం 100 మీటర్ల పరిధి నిబంధనలను అమలు చేయాలని నామినేషన్ కేంద్రాల్లోకి అనుమతి లేకుండా వ్యక్తులను పంపవద్దని అన్నారు.అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన

## చిరంజీవి ని దీవించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్






**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ డిసెంబర్ 5** శుక్రవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గల సాయి ప్రభాత్ నగర్ అభయా టౌన్ షిప్ కి చెందిన 24 రిపోర్టర్ కాసోజు శ్రీధర్ నాగరాణి కుమారుడు జీవాన్ష్ మొదటి పుట్టినరోజు వేడుకలో పాల్గొని చిరంజీవి ని నిండు నూరేళ్లు సంతోషం గా ఉండాలి అని ఆశీర్వధించి భగవంతుణ్ని ప్రార్ధించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. ఈ కార్యక్రమం లో వారితో పాటు ఏదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు వెంపటి వెంకన్న, కేసిరెడ్డి సురేష్ రెడ్డి, భద్ర చారీ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి స్వగ్రామంలో ఏకగ్రీవం





పార్టీలకతీత నిర్ణయం....కాంగ్రెస్ అభ్యర్థికే సర్వసమ్మతి
నారాయణపురం సర్పంచ్‌గా గొల్లమందల వెంకటేశ్వర్లు
మంత్రి సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి సమన్వయంతో ఏకాభిప్రాయం

**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ డిసెంబర్ 5** కల్లూరు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్వగ్రామం కల్లూరు మండలం నారాయణపురం పంచాయతీలో సర్పంచ్ పదవి ఏకగ్రీవంగా ఖరారైంది. మండల పరిధిలో మూడో విడతలో జరగాల్సిన ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గొల్లమందల వెంకటేశ్వర్లు మాత్రమే నామినేషన్ దాఖలు చేయడంతో పోటీ లేకుండానే ఫలితం తేలిపోయింది. – గ్రామ అభివృద్ధి కోసం ఏక కంఠం ఎస్సీ జనరల్‌కు రిజర్వ్ చేసిన ఈ స్థానానికి గ్రామాభివృద్ధి ప్రధాన ధ్యేయంగా గ్రామ పెద్దలు, యువకులు, అన్ని వర్గాల ప్రజలు ఒకే అభిప్రాయంతో ముందుకొచ్చారు. రాజకీయాలను పక్కనబెట్టి కాంగ్రెస్ అభ్యర్థికి సర్వసభ్య మద్దతు ప్రకటించారు.– మంత్రి సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి సమన్వయంతో ఏకాభిప్రాయం ఈ ఏకగ్రీవానికి మంత్రి సోదరుడు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి కీలక పాత్ర పోషించారు. గ్రామంలోని అన్ని వర్గాల నాయకులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి అభిప్రాయ భేదాలను సర్దుబాటు చేసి ఏకాభిప్రాయాన్ని ఏర్పరిచారు. దీంతో పంచాయతీ పాలకవర్గం మొత్తం ఏకగ్రీవంగా ఏర్పడే దిశగా మార్గం సుగమమైంది. – మంత్రి పొంగులేటి అభినందనలు... ప్రజల్లో హర్షం ఏకగ్రీవంగా ఎన్నికైన వెంకటేశ్వర్లుకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ప్రసాద్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. నారాయణపురం అభివృద్ధి పథంలో ఇది శుభ సూచికమని మంత్రి వ్యాఖ్యానించారు. స్వగ్రామం ఏకగ్రీవం కావడంతో స్థానిక ప్రజలు, కాంగ్రెస్ శ్రేణుల్లో హర్షం వెల్లివిరుస్తోంది.

## కస్టమ్ మిల్లింగ్ రైస్(సీఎంఆర్) డెలివరి ప్రక్రియలో మిల్లర్లు అలసత్వం వీడాలి

: అదనపు కలెక్టర్ నగేష్




**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, డిసెంబర్ 05(అక్షర రేఖా న్యూస్):** శుక్రవారం కలెక్టరేట్ ప్రజావాణి హాల్లో జిల్లా పౌర సరఫరాల అధికారి నిత్యానంద్, డిఎం సివిల్ సప్లై జగదీష్, రైస్‌మిల్లర్లతో అదనపు కలెక్టర్ నగేష్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా మిల్లులవారీగా కేటాయించిన ధాన్యం ఇప్పటివరకు అప్పగించిన బియ్యం వివరాలను తెలుసుకున్నారు. డెలివరి ప్రక్రియను అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ రబి (యాసంగి) 2024-25 కొరకు సమర్పించవలసిన బ్యాలెన్స్ బకాయిల విషయంలో, మెదక్ జిల్లా అధికారుల సమక్షంలో సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకోబడ్డాయన్నారు.బకాయిలు ఉన్న మిల్లర్లు తమకు కేటాయించిన రోజు వారీ టార్గెట్లను తప్పనిసరిగా నిర్దిష్టంగా పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినారు.రోజు వారీ లక్ష్యాలను పూర్తి చేయనట్లయితే సంబంధిత మిల్లర్లు డిఫాల్ట్ పరిగణించబడే ఆస్కారం ఉందని, అలాగే వారికి కేటాయించిన ధాన్యాన్ని ఇతర మిల్లులకు బదిలీ చేసే అవకాశం లేకపోలేదని .అదనంగా, స్వీకరణకు చివరి తేదీ 28.02.2026 మాత్రమే అని, ఈ గడువు అనంతరం ఏ విధమైన స్వీకరణ చేపట్టబడదని అధికారులచే స్పష్టంగా తెలియజేయబడినది. సంబంధిత మిల్లర్లు గడువు ముగిసేలోపు తమ రోజు వారీ టార్గెట్లను యథావిధిగా పూర్తి చేసి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పై ప్రత్యేక దృష్టి

**శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా అన్ని వర్గాల ప్రజలు సహకరించాలి**
**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**జగిత్యాల :** ప్రజాస్వామ్య వ్యవస్థను బలపరిచే ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ ప్రక్రియ స్వేచ్ఛగా, శాంతియుత వాతావరణంలో సాగేందుకు పోలీస్ శాఖ పరంగా కావలసిన భద్రత ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు.. శుక్రవారం ఇబ్రహీంపట్నం,మెట్ పల్లి, మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను ఎస్పీ స్వయంగా పరిశీలించి భద్రత పరంగా చేయవలిసిన ఏర్పాట్ల గురించి అదికారులకు పలు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రల దగ్గర ప్రహరీ గోడ, కరెంట్, వాటర్ మొదలగునవి ముందస్తు అవసరాలు అక్కడ ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... మొదటి విడత సర్పంచ్ ఎన్నికల సందర్భంగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పై ప్రత్యేక దృష్టి సాధించడం జరిగిందని అన్నారు. మొదటి విడతకు సంబంధించిన 122 గ్రామాలు ,1172 వార్డ్ లలోఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని దీనికి సంబంధించి మొత్తం 1172 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద బీఎన్ ఎస్ఎస్ 163 ఆక్ట్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని, ఎన్నికల నియమాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం అన్నారు.ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన, గొడవలు సృష్టించాలని చూసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని హెచ్చరించారు. ప్రజలంతా ఎలక్షన్ సమయంలో పోలీసు వారికి సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఎస్పీ వెంట మెట్ పల్లి, కోరుట్ల సి.ఐ లు అనిల్ కుమార్ ,సురేష్ ,ఎస్.ఐ లు అనిల్ కిరణ్ కుమార్, శ్రీధర్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.


## సేవ చేయని జీవితం నిరర్థకం

**మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు**

సమాజానికి సేవ చేయని జీవితం నిర్థరకమని, మనం పోయిన తర్వాత కూడా మన గురించి తలుచుకోవాలంటే సమాజానికి ఎంతో కొంత సేవ చేయాలని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. శుక్రవారం బంజారాహిల్స్ రోడ్ నెం. 1లోని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో 17వ వార్షిక బ్లడ్ డొనేషన్ క్యాంపు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడం ప్రాణదానంతో సమానమని తాను నమ్ముతానని అన్నారు. యువత కనీసం ఆరు నెలలకోసారి రక్తదానం చేసే విధంగా ప్రోత్సహించడంతో పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. బ్యాంకుల్లో సామాజిక సేవా కార్యక్రమాలు చేసేందుకు ముందుకు రావడం అభినందనీయం అన్నారు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు దేశ వ్యాప్తంగా ప్రతియేటా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి 5 లక్షల 80 వేల యూనిట్ల రక్తాన్ని సేకరించడం గొప్ప విషయమని అన్నారు. స్వాతంత్ర్యం రాకముందు ప్రపంచ దేశాల్లో భారతదేశం జీడీపీ నాల్గో వంతు ఉండేదని అన్నారు. బ్యాంకింగ్

# తెలంగాణలో మళ్లీ సెంటిమంట

**హైదరాబాద్ :** తెలంగాణలో రాజకీయాలు మారుతున్నాయి. తెలంగాణ సెంటిమెంటును వాడుకోవాలని, తద్వారా మరో ఐదేళ్లు అధికారంలో ఉండేలా చూసుకోవలని రేవంత్ సర్కార్ వ్యూహాత్మకంగా పావులు కదుపుతోంది. వైఎస్సార్ ఉమ్మడి రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి టీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకున్నారు. తర్వాత తెలంగాణ వాదాన్ని అణచివేయాలని చూశారు. తాజాగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ వైఫల్యాలు కప్పిపుచ్చుకోవడం కోసం తెలంగాణ వాదాన్ని పునరుద్ది పెడుతున్నట్లు అనిపిస్తోంది.రాజశేఖరరెడ్డి తెలంగాణ వాదం ప్రారంభించినా.. తర్వాత వ్యతిరేకించాడు. వైఎస్సార్ మరణం తర్వాత ఉద్యమం మరింత ఉధృతమైంది. కేసీఆర్ ఆమరణ దీక్షతో రాష్ట్ర విభజన సాధించాడు. దీంతో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి ప్రజాస్వామ్య పాలన మెరుగుపరు చడంతో హైదరాబాద్ వంటి నగరాల్లో స్థిరత్వం కొనసాగింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్‌కు ప్రజలకు మద్దతు లభించిందికాంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయాలు సాధించినప్పటికీ, పల్లె ప్రాంతాల్లో అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై చర్చ జరుగుతోంది. పంచాయతీ ఎన్నికల వేళ.. ఇది మరింత ఎక్కువైంది. రైతుబంధు వాయిదా పడటం, హామీల అమలు కాకపోవడంతో ప్రజలు నిలదీస్తున్నారు. ఈ క్రమంలో తెలంగాణ వాదంతో అస్థిరత స్థ?టంచడం కాంగ్రెస్ వ్యూహంగా కనిపిస్తోంది.ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇటీవల తెలంగాణ దిష్టి తగలడంతో కోనసీమ పచ్చదనం కోల్పోతోందని పేర్కొన్నారు. దీనిపై కాంగ్రెస్ ఆలస్యంగా స్పందించింది. ఇప్పుడు దీనిపైనే రాజకీయం చేస్తోంది. తెలంగాణకు పవన్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తోంది. లేదంటే సినిమాలు ఆడనివ్వమని మంత్రి కోమటిరెడ్డి స్వయంగా హెచ్చరించారు. బీఆర్ఎస్ కూడా పవన్ వ్యాఖ్యలను ఖండించింది. కానీ కాంగ్రెస్ దీనిని రాజకీయం చేస్తోంది. తెలంగాణ?ఆంధ్ర కేఫ్ సెంటిమెంట్ వేడెక్కించడంతో, రాజకీయ వాతావరణంలో మరింత ఉద్రిక్తత ఏర్పడుతోంది.తాజా పరిణామాలతో రెండు రాష్ట్రాల మధ్య శాంతి, అభివృద్ధి వాతావరణంలో ఉద్రిక్తతలకు దారితీయొచ్చని పరిశీలకులు భావిస్తున్నారు. ఈ క్రమంలో



ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. రాజకీయాలకన్నా స్థిరత్వం అవసరమని పేర్కొంటున్నారు.

కోమటిరెడ్డిని టార్గెట్ చేసిన ఫ్యాన్స్

పవన్ కళ్యాణ్ కోనసీమ పర్యటన లో తెలంగాణ నాయకులను ఉద్దేశించి చేసిన కామెంట్స్ రాజకీయంగా పెను దుమారమే రేపింది. ఎక్కడ చూసినా ఇప్పుడు దీని గురించే చర్చ. ముందుగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఈ అంశంపై మాట్లాడారు, విమర్శలు చేశారు, కానీ పెద్ద రేంజ్ కి తీసుకెళ్లింది మాత్రం కాంగ్రెస్ పార్టీ నాయకులే. మంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తులు పవన్ కళ్యాణ్ పై వరుసగా దాడి చేయడం మొదలు పెట్టారు. ముఖ్యంగా సినిమాటోగ్రఫీ మినిస్టర్ కోమటి రెడ్డి మాట్లాడిన మాటలు పవన్ కళ్యాణ్ అభిమానులను ఒక రేంజ్ లో ట్రిగ్గర్ చేసింది. పవన్ కళ్యాణ్ సినిమాలను ఇక మీదట మా తెలంగాణ లో ఆడనివ్వం, వెంటనే ఆయన క్షమాపణలు చెప్తే ఆలోచిస్తాం, ఇది సినిమాటోగ్రఫీ మినిస్టర్ గా నా మాట అంటూ ఆయన వార్నింగ్ ఇవ్వడం పై పవన్ ఫ్యాన్స్ సోషల్ మీడియా లో రెచ్చిపోయారు.ఇలాంటి బెదిరంపులకు లొంగేవాళ్ళం కాదు, ఇలాంటివి ఆంధ్ర ప్రదేశ్ లో మా నాయకుడు ఎన్నో చూసి ఇప్పుడు ఉప ముఖ్యమంత్రి హోదా లో కూర్చున్నాడు. మా సినిమాని ఆపేంత దమ్ము ఉంటే ప్రయత్నం చెయ్యి, చూసుకుందాం అంటూ కోమటి రెడ్డి ని ట్విట్టర్ లో ట్యాగ్ చేసి ఒక రేంజ్ లో తిట్టడం మొదలు పెట్టారు. అంతే కాదు గతం లో కోమటి రెడ్డి ఆంధ్ర ప్రజల పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు సంబంధించిన వీడియోలను కూడా సోషల్ మీడియా లో అప్లోడ్ చేసి నిలదీస్తున్నారు. ఇలా నాన్ స్టాప్ గా పవన్ ఫ్యాన్స్ నుండి దాడి ఎదురు అవ్వడం తో, కోమటి రెడ్డి సిబ్బంది పోలీసులను ఆశ్రయించారు. ఈమేరకు తనపై అసభ్య వ్యాఖ్యలు చేసిన కొంతమంది పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ ట్విట్టర్ అకౌంట్స్ కి సంబంధించిన లింకులను ఆధారాలతో సహా సీసీఎస్ లో ఫిర్యాదు చేశారట.పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ ఏ మాత్రం బెదరడం లేదు, పోలీస్ కేసులతో మమ్మల్ని అడ్డుకోలేరు, మా నాయకుడి జోలికి వస్తే ఎంత దూరం వెళ్లడానికైనా సిద్ధం అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఈ వ్యవహారం ఎక్కడ దాకా వెళ్లి ఆగుతుందో చూడాలి. కాంగ్రెస్ పార్టీ నాయకులు అనవసరం పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ తో పెట్టుకుంటున్నారు అంటూ రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఎందుకంటే తెలంగాణ ప్రాంతం లో పవన్ కళ్యాణ్ కి విపరీతమైన ఫ్యాన్ బేస్ ఉంది. పైగా తెలంగాణాలో జనసేన పార్టీ క్రియాశీలక పాత్రలో లేదు, కాంగ్రెస్ పార్టీ ఓటర్లలో పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అత్యధిక భాగం ఉంటారు. వాళ్ళ ఓట్లను కోల్పోయిన వాళ్ళు అవుతారు. పవన్ కళ్యాణ్ వీడియో లో అంత స్పష్టంగా తెలంగాణా నాయకులు అని అసంబోధించినా కూడా తెలంగాణ ప్రజలను అన్నట్టు రచ్చ చేయడం కాంగ్రెస్ కి బ్యాక్ ఫైర్ అయ్యే అంశమే అని చెప్పొచ్చు.

# యువత రాజకీయ కక్షలకు బలికావొద్దు

-మొదటిపేజీ తరువాయి

నోటిఫికేషన్లు ఇస్తామని వెల్లడించారు.

**ఉద్యమ స్ఫూర్తితో రెండేళ్ల పాలన పూర్తి..**

'ఉమ్మడి వరంగల్ జిల్లాకు ఎప్పుడు వచ్చినా ఉద్యమ స్ఫూర్తి కనిపిస్తుంది. కాకతీయుల పరిపాలన, సమ్మక్క–సారలమ్మల పోరాటం, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, ప్రొఫెసర్ జయశంకర్ ఉద్యమ స్ఫూర్తితో రాష్ట్రంలో రెండేళ్ల ప్రజాపాలన పూర్తి చేసుకున్నాం. తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందనుకొని పదేళ్లపాటు బీఆర్ఎస్‌కు అధికారం అప్పగిస్తే ఆ పార్టీ నాయకుల అభివృద్ధి, ఆస్తులే పెరిగాయి. నాడు వరి వస్తే రైతులు ఉరేసుకోవాల్సిందేనని కేసీఆర్ అన్నాడు. నేడు అదే రైతులు వరి పండిస్తే చివరి గింజ వరకు మా ప్రభుత్వం కొనడంతోపాటు సన్నాలకు రూ. 500 బోనస్ ఇస్తోంది. ఇప్పుడు వరి దిగుబడిలో తెలంగాణ దేశంలోనే అగ్రభాగంలో ఉంది'అని సీఎం రేవంత్ అన్నారు.

**వై.ఎస్. తెచ్చిన ఉచిత విద్యుత్ పేటెంట్ మాది..**

'కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతుబంధు బంద్ అయిపోతది.. రైతు రుణమాఫీ అబద్ధమని, కరెంట్ ఉండదని గడీలలో ఒంకణాలు పలికిన వారికే ఇప్పుడు పవర్ లేదు. మేం దుక్కిదున్నే ప్రతి రైతుకూ 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. ఉచిత విద్యుత్ పేటెంట్ కాంగ్రెస్ పార్టీది. 2004లో దేశంలోనే తొలిసారిగా ఉచిత కరెంట్ ఇస్తామని ఆనాటి సీఎం వై.ఎస్. రాజశేఖరరెడ్డి తొలి సంతకం పెట్టి రైతులకు ఉచిత కరెంట్ ఇచ్చారు. రూ. 1,200 కోట్ల రుణమాఫీ చేయడమే కాకుండా రైతులపై ఉన్న వందలాది క్రిమినల్ కేసులను వై.ఎస్. ఎత్తేశారు. ఇదే విధానాన్ని ప్రస్తుత కాంగ్రెస్ పరిపాలనలోనూ అందిస్తున్నాం'అని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. అధికారంలోకి రాగానే రైతులకు రూ. 20,614 కోట్లతో రుణమాఫీ చేశామని.. రైతు భరోసా పథకం కింద 3 నెలల కిందట రూ. 9 వేల కోట్లను రైతుల ఖాతాల్లో వేశామన్నారు. రూ. 22,500 కోట్లతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించామని చెప్పారు. కోటీ 10 లక్షల రేషన్‌కార్డుల ద్వారా 3.10 కోట్ల మంది లబ్ధిదారులకు సన్న బియ్యం అందిస్తున్నామన్నారు. మహిళలకు ఇప్పటికే 65 లక్షల ఇందిరమ్మ చీరలు అందించామని.. పట్టణ ప్రాంతాల్లోని మహిళలకు మార్చిలో 35 లక్షల చీరలు అందిస్తామని సీఎం వివరించారు.

**నెహ్రూ స్ఫూర్తితో ముందుకెళ్తున్నాం**

'ఎడ్యుకేషన్, ఇరిగేషన్ ప్రాధాన్యంగా తీసుకున్న తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూను ఆదర్శంగా తీసుకున్నాం. దేశంలో గొప్ప యూనివర్సిటీలు కాంగ్రెస్ పార్టీ కట్టినవే. కాంగ్రెస్ కట్టిన కాకతీయ యూనివర్సిటీ నుంచి ఎందరో మేధావులు వచ్చారు. నాగార్జునసాగర్, శ్రీశైలంతోపాటు ఎస్సారెస్పీ కూడా నెహ్రూ మొదలుపెట్టిన ప్రాజెక్టే. అందుకే మేం కూడా ఎడ్యుకేషన్, ఇరిగేషన్, కమ్యూనికేషన్‌కు ప్రాధ్యామిస్తున్నాం'అని సీఎం రేవంత్ చెప్పారు. వరంగల్‌నూ హైదరాబాద్‌లా అభివృద్ధి చేస్తాం హైదరాబాద్‌లో జరిగే అభివృద్ధి వరంగల్ నగరంలోనూ చేస్తామని సీఎం రేవంత్ హామీ ఇచ్చారు. ఎయిర్‌పోర్టు, ఔటర్ రింగ్‌రోడ్డు, అండర్ డ్రైనేజీ పనులను మార్చి 31లోగా ప్రారంభిస్తామని తెలిపారు. 'తెలంగాణ అభివృద్ధికి నిధుల కోసం ఎన్నిసార్లయినా ఢిల్లీ వెళ్తా.. అభివృద్ధి కోసం ఎవరినైనా కలుస్తా.. కొట్లాడుతా. ప్రజలు అండగా ఉంటే ఢిల్లీనైనా ఢీకొడతా'అని రేవంత్ స్పష్టం చేశారు.

**ప్రతి మహిళకు చీర అందాలి..**

18 ఏళ్లు నిండిన ప్రతి యువతి, మహిళకు ప్రభుత్వం సారెగా అందించే ఇందిరమ్మ చీర అందేలా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, కలెక్టర్లు బాధ్యత తీసుకోవాలి. 65 లక్షల చీరలు తయారీదారుల నుంచి అందగా.. పల్లెల్లో పంపిణీ ప్రారంభించాం. ఎన్నికల కోడ్‌తో ఆగినవాటిని తర్వాత ఇస్తాం. పట్టణ ప్రాంతంలో 35 లక్షల చీరలను మార్చిలో పంపిణీ చేస్తాం. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే ప్రణాళికలతో పథకాలు చేపడుతున్నాం. హైదరాబాద్‌లో 150 షాపులతో నైట్ బజార్లు ఏర్పాటు చేశాం. త్వరలో మహిళా సంఘాలు ఆన్‌లైన్ విక్రయాలు ప్రారంభిస్తాయి. 2004–2014 మధ్య అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 25 లక్షల ఇళ్లు కట్టించింది. మేమొచ్చాక రూ.22,500 కోట్లతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్నాం. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను కొందరు రెఫరెండం అంటూ ఇంటింటికీ తిరిగారు. కానీ వారి అహంకారపూరిత మాటలను విని, ఓటర్లు ఓడించారు. నెలరోజులైనా ఇంట్లో కూర్చోకుండా మళ్లీ బయటకొచ్చి మా ప్రభుత్వంపై అబద్ధాలు చెబుతున్నారు. విదేశాల్లో చదువుకున్నామని చెప్పుకొనేవారికి రాష్ట్రంలో రెండో విమానాశ్రయం ఏర్పాటు చేయాలనే ఆలోచన కూడా రాకపోవడం ఏమిటో' అని సీఎం అన్నారు. 'గత ప్రభుత్వం కమీషన్లు రావనే పేదలకు రెండు పడకగదుల ఇళ్లు కట్టించలేదు' అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో మంత్రులు కొండా సురేఖ, సీతక్క, ఎంపీ బలరాంనాయక్, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్, ఎమ్మెల్సీలు బస్వరాజ్ సారయ్య, శ్రీపాల్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, నాయిని రాజేందర్‌రెడ్డి, గండ్ర సత్యనారాయణరావు, నాగరాజు, ముఖ్యమంత్రి సలహాదారు వేంనరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**మంచోళ్లకు జిమ్మేదారి ఇవ్వండి..**

'పంచాయతీ ఎన్నికల్లో మీరు ఎన్నుకునే సర్పంచ్ మీ మంత్రి దగ్గర కూర్చొని నిధులు తేవాలి. మంచోళ్లకు జిమ్మేదారి ఇవ్వండి. క్వార్టర్, హాఫ్‌కు ఇస్తే అగమాగం అవుతారు'అని ప్రజలకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ప్రతి ఊరికీ రోడ్డు ఉండాలన్న ఉద్దేశంతో రూ. 20 వేల కోట్లను రాష్ట్ర ప్రభుత్వం వెచ్చిస్తోందని చెప్పారు. రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ ఇన్‌చార్జ్ మంత్రి అయిన పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రెండేళ్ల కాంగ్రెస్ ప్రజాపాలనలో ఆర్థిక పరిస్థితులు సహకరించకపోయినా.. ప్రతిపక్షాలు విషం కక్కుతున్నా.. ప్రజాసంక్షేమం కోసం సీఎం రేవంత్‌రెడ్డి పాటుపడుతున్నారని చెప్పారు. ఈ సభలో మంత్రులు ధనసరి అనసూయ సీతక్క, కొండా సురేఖ, మహబూబాద్ ఎంపీ బలరాం నాయక్, ప్రభుత్వ విప్ రాంచంద్ర నాయక్, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, కేఆర్ నాగరాజు, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, నాయిని రాజేందర్‌రెడ్డి, గండ్ర సత్యనారాయణరావు, ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య, శ్రీపాల్‌రెడ్డి తదితరులు

# ప్రగతి ప్రణాళికలపై ఫోకస్ ఉండాలి

హైదరాబాద్

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో రాష్ట్ర భవిష్యత్తు రోడ్‌మ్యాప్‌ను ప్రకటించనున్నట్లు ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. రాబోయే రెండు దశాబ్దాల్లో ప్రగతిశీల ఆర్థిక వ్యవస్థ రూపకల్పనకు ఇది ఉపయోగపడుతుందని అన్నారు. విజన్ డాక్యుమెంట్ రూపకల్పనలో రాబోయే కాలంలో చేపట్టే ప్రగతికి సంబంధించిన రాష్ట్ర ప్రణాళికలపై ఎక్కువగా ఫోకస్ పెట్టాలని చెప్పారు. శుక్రవారం రాత్రి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డితో కలిసి ప్రజాభవన్‌లో ఏర్పాటు చేసిన సమ్మిట్ వార్‌రూమ్‌ను సందర్శించారు. ఉన్నతాధికారులతో ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు.

**3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీకి రోడ్‌మ్యాప్**

'ఇది పూర్తిగా ఆర్థికాంశాలతో కూడిన సమ్మిట్. 2047 నాటికి తెలంగాణ ఆర్థిక వ్యవస్థ 3 ట్రిలియన్ డాలర్లకు చేరుకునే రోడ్‌మ్యాప్‌ను ఈ సందర్భంగా ఆవిష్కరించనున్నాం. విజన్ డాక్యుమెంట్ సామాన్య ప్రజలకు కూడా అందుబాటులో ఉండేలా డిజిటల్ రూపంలోనూ ఉండాలి. వచ్చే సంవత్సరం దావోస్‌లో జరిగే సమావేశంలో ఇప్పుడు జరుగుతున్న తెలంగాణ రైజింగ్ 2047 సమ్మిట్ విజయోత్సవాన్ని వివరించడానికి వీలుగా ఉండాలి..'అని ముఖ్యమంత్రి సూచించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శనివారం సాయంత్రం సమ్మిట్ కార్యకలాపాలకు సంబంధించి ఎప్పుడు, ఏం జరుగుతుందనే వివరాలను మీడియాకు వెల్లడిస్తారని తెలిపారు. దేశంలో ప్రస్తుతం జరుగుతున్న విమానాల రద్దుకు సంబంధించి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిత్వ శాఖ అధికారులతో మాట్లాడాలని, హైదరాబాద్‌కు వచ్చే విమానాలకు సంబంధించి సమస్యలను పరిష్కరించేలా చూడాలని సీఎం ..అధికారులను ఆదేశించారు. కాగా సదస్సు నిర్వహించే ప్రదేశంలో అన్ని రకాల ఏర్పాట్లు దాదాపు పూర్తయినట్లు అధికారులు ముఖ్యమంత్రికి చెప్పారు.

**తెలుగు, ఇంగ్లిష్, ఉర్దూ భాషల్లో విజన్ డాక్యుమెంట్**

గ్లోబల్ సమ్మిట్‌లో సుమారు వెయ్యి మంది ప్రతినిధులకు 'తెలంగాణ రైజింగ్ 2047'విజన్ డాక్యుమెంట్‌ను అందించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. రాష్ట్ర భవిష్యత్ అభివృద్ధిని సూచించే ఈ డాక్యుమెంట్ రూపకల్పన వేగవంతం చేసినట్లు అధికారులు తెలిపారు. సీఎస్ కె.రామకృష్ణారావు నేతృత్వంలోని ఉన్నతాధికారుల బృందం.. వివిధ శాఖల నుంచి వచ్చిన సమాచారం ఆధారంగా డాక్యుమెంట్ తయారీ ప్రక్రియను వేగవంతం చేసింది. డాక్యుమెంట్ డిజైన్‌కు తుది మెరుగులు దిద్దుతోంది. ఈ డాక్యుమెంట్ ఇంగ్లిష్, తెలుగు, ఉర్దూ భాషల్లో ఉండనుంది. దీనికి సంబంధించిన సాఫ్ట్ కాపీలు త్వరలో ప్రభుత్వ వెబ్‌సైట్లలో అందుబాటులోకి రానున్నాయి. వివిధ రంగాలు, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు పాల్గొనే ఈ సమ్మిట్‌లో విజన్ డాక్యుమెంట్ ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. కవర్ పేజీని..భవిష్యత్‌లో భారత్ ఫ్యూచర్ సిటీలో రూపుదిద్దుకోనున్న సూచనాత్మక నగరం ప్రతిబింబించేలా రూపొందిస్తున్నారు.

# హైకోర్టుకు క్షమాపణ చెప్పిన హైడ్రా కమిషనర్ రంగనాథ్

హైదరాబాద్






హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ హైకోర్టు ద్విసభ్య ధర్మాసనం ఎదుట వ్యక్తిగతంగా హాజరై బేషరతుగా క్షమాపణ చెప్పారు. ఆయన క్షమాపణను అనుమతించిన ధర్మాసనం తదుపరి విచారణకు హాజరు నుంచి మినహాయింపు ఇచ్చింది. అయితే ధిక్కరణ కేసు కొనసాగుతుందని, వాదనలు విని తీర్పు వెల్లడిస్తామని స్పష్టం చేసింది. తదుపరి విచారణ ఈ నెల 18కి వాయిదా వేసింది. బతుకమ్మకుంట భూ వివాదంపై జూన్ 12న హైకోర్టు స్టేటస్ కో ఉత్తర్వులు జారీచేసింది. ఈ ఉత్తర్వులను హైడ్రా ఉల్లంఘించినందున కమిషనర్ రంగనాథ్‌పై ధిక్కరణ చర్యలు తీసుకోవాలంటూ భూ హక్కులు కోరుతున్న ఎడ్ల సుధాకర్‌రెడ్డి హైకోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ మౌషుమి భట్టాచార్య, జస్టిస్ బీఆర్ మధుసూదన్‌రావు ధర్మాసనం.. రంగనాథ్‌ను నేరుగా హాజరై వివరణివ్వాలని గతంలో ఆదేశించింది. అయినా గత నెల 27న ఆయన హాజరుకాలేదు. దీనిపై ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేస్తూ అధికారిక అవసరాలు, అనివార్యమైన విపత్తు నిర్వహణ బాధ్యతల కారణంగా వ్యక్తిగత హాజరు నుంచి మినహాయించాలని ఆయన దాఖలు చేసిన మధ్యంతర అప్లికేషన్ (ఐఏ)ను కొట్టివేసింది. డిసెంబర్ 5న ఎలాంటి కారణాలు చెప్పకుండా హాజరుకావాలని మరోసారి ఆదేశించింది. దీంతో శుక్రవారం రంగనాథ్ ధర్మాసనం ముందు హాజరై క్షమాపణ కోరారు. కోర్టు ఆదేశాలను ఉల్లంఘించినందుకు పశ్చాత్తాపం వ్యక్తం చేస్తూ.. భవిష్యత్‌లో ఇలాంటి పొరపాట్లు జరగకుండా చూసుకుంటానని హామీఇచ్చారు. దీంతో ధర్మాసనం ధిక్కరణ పిటిషన్‌లో వాదనలు విన్నది. జూన్ 12 తర్వాత నిర్మాణాలు చేపట్టినట్లు తాజా ఫొటోల్లో కనిపిస్తోందని అభిప్రాయపడింది. ముఖ్యమంత్రి, మంత్రుల ప్రస్తావన తీసుకురావొద్దని, ధిక్కరణపైనే వాదనలు వినిపించాలని ప్రభుత్వ న్యాయవాదికి సూచించింది. సివిల్ కోర్టు ఆదేశాలను సవాల్ చేస్తూ సుధాకర్‌రెడ్డి దాఖలు చేసిన మరో పిటిషన్‌ను కూడా డిసెంబర్ 18కి వాయిదా వేసింది.

## మధ్య తరగతికీ ఇళ్లు.. వచ్చే మార్చి నాటికి లక్ష

-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వ హయాంలో మధ్యతరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకుని కేపీహెచ్‌బీలో నిర్మించిన హౌసింగ్ బోర్డు ఇళ్లల్లో శిథిలావస్థకు చేరుకున్నవాటిని గుర్తించి వాటిని తొలగించి ఆయా స్థలాల్లో హైరైజ్ భవనాల నిర్మాణానికి అనుమతించే అంశాన్ని పరిశీలిస్తున్నాం. గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన 2 బీహెచ్‌కే ఇళ్లను రూ.700 కోట్లు వెచ్చించి పూర్తి చేస్తున్నాం. మరో రూ.200 కోట్లతో ఆయా కాలనీలకు మౌలిక వసతులు కల్పిస్తున్నాం. లీజులు చెల్లించని, కబ్జా అయిన హౌసింగ్ బోర్డు భూములను స్వాధీనం చేసుకుంటున్నాం. ఇప్పటికే వెయ్యి ఎకరాల భూమికి ప్రహరీ గోడలు నిర్మించాం. ఇప్పటివరకు 4 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయగా, 3 లక్షల ఇళ్లు వివిధ స్థాయిల్లో నిర్మాణంలో ఉన్నాయి. వచ్చే మార్చి నాటికి లక్ష ఇళ్ల గృహ ప్రవేశాలు జరుగుతాయి. జూన్ నాటికి మరో 2 లక్షల ఇళ్ల గృహ ప్రవేశాలుంటాయి. ఇందిరమ్మ ఇళ్ల పథకంపై గ్లోబల్ సమ్మిట్‌లో కూడా చర్చించనున్నాం..'అని మంత్రి తెలిపారు.

**సొంతజాగా లేని వారికి మూడో విడతలో..**

'ఇందిరమ్మ ఇళ్ల పథకం కోసం లంచమడిగిన 9 మంది గ్రామ కార్యదర్శులను సస్పెండ్ చేశాం. మరో ఇద్దరిని సర్వీసు నుంచి తొలగించాం. గత ప్రభుత్వం ఎన్నికల ముందు హడావుడిగా జ్యోతి పథకం పేరుతో ఇళ్ల నిర్మాణానికి మంజూరీలు ఇచ్చిన వాటితోపాటు గతంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మంజూరు పొంది అసంపూర్తిగా నిర్మాణాలను వదిలేసిన దాదాపు 15 వేల మందికి కొత్త పథకం వర్తించేలా నిర్ణయం తీసుకోనున్నాం. ఈ పథకానికి సంబంధించి రెండో విడతలో కూడా సొంత జాగా ఉన్నవారినే పరిగణనలోకి తీసుకుంటాం. సొంతజాగా లేని వారికి మూడో విడతలో మంజూరు చేస్తాం. పట్టణ పేదల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా వారు నివసిస్తున్న ప్రాంతాల్లోనే జీ ప్లస్ 4 పద్ధతిలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించే విధంగా త్వరలో ఇందిరమ్మ అర్బన్ హౌసింగ్ పాలసీని ప్రకటించబోతున్నాం..'పొంగులేటి చెప్పారు.

**బీఆర్ఎస్ హయాంలో భూముల కన్వర్షన్**

'గతంలో పారిశ్రామిక భూములను నివాస ప్రాంత భూములుగా మార్చిన విషయాన్ని, అస్మదీయులకు కట్టబెట్టిన విషయాన్ని కేటీఆర్ సహా బీఆర్ఎస్ నేతలు మరిచిపోయి, ఇప్పుడు హిల్ట్ పాలసీపై విమర్శలు చేస్తున్నారు. ఓఆర్ఆర్ నిర్వహణను కూడా ప్రైవేటు వ్యక్తులకు అప్పగించి కేసీఆర్, కేటీఆర్‌లు కావలసిన వారి దగ్గర ముడుపులు తీసుకొని భూములను కన్వర్ట్ చేశారు. పరోక్షంగా, ప్రత్యక్షంగా వేలాది ఎకరాలు వేలం వేశారు. గతంలో ఎల్‌బీనగర్‌లోని దాదాపు 40 ఎకరాల స్థలాన్ని పీవీ రాజు ఫార్మా కంపెనీకి లీజుకు ఇవ్వగా, భూగర్భ జలాలు కలుషితమయ్యాయని ప్రజలు ఆందోళన జరిపారు. ఈ పారిశ్రామిక భూములను రెసిడెన్షియల్ జోన్‌గా మార్చింది బీఆర్ఎస్ కాదా? ఈ ఫైలుపై తండ్రీ కొడుకులు సంతకాలు చేయలేదా? ఐడీపీఎల్‌లో కూడా ఇదే విధంగా చేశారు. హిల్ట్ పాలసీపై బీజేపీ, బీఆర్ఎస్‌లు ఒకే స్క్రిప్టుతో డ్రామాలాడుతున్నాయి..'అని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## 'రైజింగ్ విజన్ 2047'పై ప్రభుత్వం కసరత్తు



-మొదటిపేజీ తరువాయి

ఉన్నారు. యూఏఈ, యూకే, సింగపూర్, కెనడా, జర్మనీ తదితర దేశాల నుంచి ఉన్నతస్థాయి ప్రతినిధి బృందాలు సదస్సులో పాల్గొననున్నాయి.

**ప్రధాని రాక అనుమానమే**

ప్రధాని నరేంద్ర మోదీతోపాటు కాంగ్రెస్ పెద్దలు మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ తదితరులను సదస్సుకు సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా ఆహ్వానించడం తెలిసిందే. అయితే పార్లమెంటులో సోమ, మంగళవారాల్లో ఓటర్ల జాబితా సవరణ, వందేమాతరంపై చర్చ నేపథ్యంలో సదస్సుకు ప్రధాని హాజరయ్యే అవకాశాలు లేవని అధికార వర్గాల సమాచారం. కాంగ్రెస్ కూడా విప్ జారీ చేయడంతో ఆ పార్టీ ఎంపీలు కూడా సదస్సుకు హాజరయ్యే అవకాశం లేనట్లు తెలిసింది. మరోవైపు ఇతర రాష్ట్రాల సీఎంలను గ్లోబల్ సదస్సుకు ఆహ్వానించేందుకు పలువురు మంత్రులు శుక్రవారం ఆయా రాష్ట్రాలకు బయలుదేరి వెళ్లారు.

**ప్రారంభోత్సవ అతిథులు వీరే..**

ఈ నెల 8న మధ్యాహ్నం ఒంటి గంటకు జరిగే 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025'ప్రారంభ సమావేశంలో బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్‌తోపాటు బయోకాన్ చైర్‌పర్సన్ కిరణ్ మజుందార్ షా, నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ సుమన్ కె. బెరి, 2025 మిస్ వరల్డ్ ఒపల్ సుచత చువాంగ్‌శ్రీ, ట్రంప్ మీడియా%–%టెక్నాలజీ గ్రూప్ సీఈఓ ఎరిక్ స్వైడర్ అతిథులుగా పాల్గొననున్నారు. అయితే ప్రారంభ, ముగింపు కార్యక్రమాల్లో పాల్గొనే అతిథులు, ప్రతినిధుల జాబితాలో స్వల్ప మార్పుచేర్పులు ఉండే అవకాశముందని అధికారులు చెబుతున్నారు. మైక్రోసాఫ్ట్ చైర్మన్ అండ్ సీఈఓ సత్య నాదెళ్ల, అడోబ్ సీఈఓ శంతను నారాయణ్, ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు అజయ్ బగ్గా, ప్రొక్టర్ అండ్ గ్యాంబుల్ సీఈవో సదస్సులో వర్చువల్‌గా పాల్గొంటారని అధికార వర్గాలు తెలిపాయి.

**సాంకేతిక రంగం నుంచే ఎక్కువ మంది...**

ఈ సదస్సుకు 1,686 ప్రతినిధులు హాజరవుతుండగా వారిలో 198 మంది (11.7 శాతం) ఐటీ, సాంకేతిక రంగాలకు చెందిన వారే కావడం గమనార్హం. ప్రతినిధుల్లో ప్రభుత్వాధికారులు, రాయబార కార్యాలయ ప్రతినిధులు 75 మంది (4.4 శాతం), ఆరోగ్య, ఫార్మా రంగాలకు చెందిన వారు 66 మంది (3.9 శాతం), బ్యాంకింగ్, ఆర్థిక సేవలు 55 (3.3 శాతం), వ్యవసాయం, ఆహార భద్రతా రంగాల నుంచి 3.1 శాతం మంది హాజరవుతున్నారు. హైదరాబాద్ నుంచి 704 (41.8 శాతం), జాతీయ స్థాయిలో 727 మంది (43.1 శాతం), అంతర్జాతీయ స్థాయిలో 255 మంది (15.1 శాతం ప్రతినిధులు సదస్సుకు హాజరవుతారు. గూగుల్, అమెజాన్‌తోపాటు అనేక జీసీసీల ప్రతినిధులు ఇందులో ఉన్నారు.

**26 అంశాలపై చర్చాగోష్టులు..**

సదస్సులో భాగంగా సాంకేతికత, ఆరోగ్య సంరక్షణ, ఇంధనం, ఆర్థిక వృద్ధి సహా వివిధ అంశాలపై 26 చర్చాగోష్టులు ఉంటాయి. ఏకకాలంలో 15 రంగాలకు చెందిన అంశాలపై చర్చాగోష్టులు నిర్వహించేందుకు నాలుగు సమావేశ మందిరాలు సిద్ధం చేస్తున్నారు. కాలుష్యరహిత ఇంధనం, గ్రీన్ మొబిలిటీ, టెక్ తెలంగాణ, గ్లోబల్ ఎడ్యుకేషన్ హబ్‌గా తెలంగాణ, ఏరోస్పేస్, డిఫెన్స్, హెల్త్, టాలెంట్ మొబిలిటీ, గిగ్ ఎకానమీ, ఒలింపిక్స్, సాంస్కృతిక, పర్యాటకం, మూసీ పునరుద్ధరణ, భారత్ ఫ్యూచర్ సిటీ, వ్యవసాయం వంటి అంశాలపై చర్చాగోష్టులు జరగనున్నాయి. దక్షిణ కొరియా, ఆస్ట్రేలియా, కెనడాతో వ్యూహాత్మక సంబంధాలపై ప్రత్యేకంగా చర్చ ఉండనుంది. కిరణ్ మజుమ్‌దార్ షా (బయోకాన్), పీవీ సింధు (ఒలింపిక్ చాంపియన్), రితేశ్ దేశ్‌ముఖ్, రిషబ్ శెట్టి (వినోద రంగం), సతీశ్‌రెడ్డి (ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా), అర్వింద్ సుబ్రహ్మణ్యం (పెటర్సన్ ఇన్‌స్టిట్యూట్), రజత్ గుప్తా (మెకిన్సీ భాగస్వామి), బీవీఆర్ సుబ్రమణియం (నీతి ఆయోగ్ సీఈఓ) తదితర ప్రముఖులు, ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు అధికారులు చర్చాగోష్టుల్లో ప్రసంగించనున్నారు. సెమీకండక్టర్ల రంగంలో భాగస్వామ్యాలు, గ్లోబల్ కేపబులిటీ సెంటర్ల విస్తరణ, ఇండో%–%పసిఫిక్ వాణిజ్య సంబంధాల బలోపేతం, తెలంగాణ నెట్%–%జీరో లక్ష్యాలకు అనుగుణంగా పవర్ ప్రాజెక్టుల వేగవంతం వంటి కీలక విధాన ప్రకటనలు, పెట్టుబడుల ఒప్పందాలు సదస్సు వేదికగా జరగనున్నాయి.

# బలీయ బంధమే ధ్యేయం

**న్యూఢిల్లీ:**
దేశ రాజధాని ఢిల్లీలో 23వ ఇండియా%-%రష్యా సదస్సులో శుక్రవారం కీలక అంశాలపై చర్చించారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు పుతిన్‌తోపాటు ఇరుదేశాల ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొన్నారు. భారత్, రష్యా మధ్య ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని మోదీ, పుతిన్ నిర్ణయానికొచ్చారు. రెండు దేశాల నడుమ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని అధికారికంగా ప్రకటించి ఈ ఏడాది అక్టోబర్ నాటికి 25 ఏళ్లు పూర్తికావడం విశేషం. సదస్సు అనంతరం మోదీ, పుతిన్ ఒక ఉమ్మడి ప్రకటన విడుదల చేశారు. భారత్, రష్యా సంబంధాలకు పరస్పర విశ్వాసం, జాతీయ ప్రయోజనాల పట్ల పరస్పర గౌరవమే పునాది అని ఉద్ఘాటించారు. ప్రపంచ శాంతి, స్థిరత్వానికి రెండు దేశాల భాగస్వామ్యం దోహదపడుతున్నట్లు వివరించారు. ప్రస్తుత ప్రపంచ భౌగోళిక రాజకీయాలు, కొన్ని ప్రాంతాల్లో ఘర్షణల నేపథ్యంలో ఇరుదేశాల బంధానికి మరింత ప్రాధాన్యం పెరిగిందని పేర్కొన్నారు. రష్యాలోని యెకటెరిన్‌బర్గ్, కజన్ నగరాల్లో భారత కాన్సులేట్లు ప్రారంభం కావడాన్ని మోదీ, పుతిన్ స్వాగతించారు.

**ఉమ్మడి ప్రకటనలోని ముఖ్యాంశాలివీ..**
ద్వైపాక్షిక వాణిజ్యాన్ని సమతుల్యంగా, సుస్థిరమైన రీతిలో పెంపొందించుకోవాలి. భారత్ నుంచి రష్యాకు ఎగమతులు భారీగా పెంచాలి. పారిశ్రామిక సహకారాన్ని బలోపేతం చేసుకోవాలి. కొత్తగా సాంకేతికత, పెట్టుబడుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాలి. ఆధునిక రంగాల్లో కలిసి పని చేయడానికి నూతన అవకాశాలను అన్వేషించాలి. 2030 నాటికి ఇరుదేశాల ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 100 బిలియన్ డాలర్లకు చేర్చాలి. భారత్, రష్యా వ్యూహాత్మక భాగస్వామ్యానికి ఇంధన రంగమే మూలస్తంభం. అందుకే ఈ రంగంలో సహకారాన్ని విస్తరింపజేసుకోవాలి. ఇంధన రంగంలో పెట్టుబడిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి. కొత్త పెట్టుబడులను ప్రోత్సహించాలి. రెండు దేశాల నడుమ స్థిరమైన, ప్రభావవంతమైన రవాణా కారిడార్ల నిర్మాణానికి సహకారాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలి. సరుకు రవాణా వ్యవస్థను, ఇరుదేశాల అనుసంధానాన్ని మెరుగుపర్చాలి. మౌలిక సదుపాయాల సామర్థ్యాన్ని ఇంకా పెంచాలి.
? రష్యన్ ఫెడరేషన్‌లోని దూర ప్రాచ్యం, ఆర్కిటిక్ జోన్లలో వాణిజ్యం, పెట్టుబడుల సహకారాన్ని పెంచుకోవాలి. ఆర్కిటిక్ ప్రాంతానికి సంబంధించి తరచుగా ద్వైపాక్షిక సంప్రదింపులు జరపాలి. ఆర్కిటిక్ కౌన్సిల్‌లో పరిశీలక దేశం హోదా పాత్ర పోషించడానికి భారత్ సంసిద్ధత.
అణు ఇంధన రంగంలో సహకారం బలోపేతం కావాలి. న్యూక్లియర్ ఎనర్జీని శాంతియుత ప్రయోజనాల కోసమే వాడుకోవాలి. రెండు దేశాలు అందుకు మద్దతివ్వాలి. అణు విద్యుత్ ప్లాంట్ల స్థాపనకు సహకరించుకోవాలి. అలాగే అంతరిక్ష రంగంలోనూ సహకారం బలపడాలి. మానవ సహిత అంతరిక్ష కార్యక్రమాలు, శాటిలైట్ నావిగేషన్, ప్లానెటరీ ప్రయోగాల్లో పరిజ్ఞానాన్ని పంచుకోవాలి. రాకెట్ ఇంజన్ల అభివృద్ధి, ఉత్పత్తిలో పరస్పరం ప్రయోజనం పొందేలా కలిసి పనిచేయాలి. సైనిక, సైనిక సాంకేతిక సహకారాన్ని కూడా పెంపొందించుకోవాలి. సైనిక సామగ్రి విడిభాగాలను భారత్‌లో తయారు చేయాలి. ఇందుకు రష్యా సహకరిస్తుంది. రక్షణ రంగంలో భారత్ స్వయం సమృద్ధి సాధించడానికి రష్యా తోడ్పాటు లభిస్తుంది. భారత సైనిక దళాల అవసరాలు తీర్చేలా ఉమ్మడి వెంచర్లు ఏర్పాటు చేయాలి. మిత్రదేశాలకు భారత్ నుంచి సైనిక సామగ్రి, ఆయుధాలను ఎగుమతి చేయాలి.
శాస్త్ర, సాంకేతిక రంగాల్లో సహకారాన్ని మరింత దృఢంగా మార్చుకోవాలి. ఇరుదేశాల ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రైవేట్ సంస్థలు కలిసి పనిచేసేలా ప్రోత్సహించాలి. అరుదైన ఖనిజాల అన్వేషణ, వెలికితీత, శుద్ధి, రీసైక్లింగ్‌కు ఉమ్మడి కృషి అవసరం. సైన్స్, టెక్నాలజీ, నూతన ఆవిష్కరణల్లో ఉమ్మడి పరిశోధనలకు ప్రాధాన్యం ఇవ్వాలి. డిజిటల్ టెక్నాలజీలో సహకారాన్ని అభివృద్ధి చేసుకోవాలి. ఇరుదేశాల విద్యాసంస్థలు, శాస్త్రీయ సంస్థల మధ్య భాగస్వామ్యం బలపడాలి.
భారత్, రష్యా స్నేహ సంబంధాలకు సంస్కృతుల అనుసంధానం, ప్రజల అనుసంధానం అత్యంత కీలకం. మరింత లోతైన సంబంధాల కోసం రెండు దేశాల్లో సాంస్కృతిక వేడుకలు, పుస్తక ప్రదర్శనలు, పండుగలు, కళాత్మక పోటీలు నిర్వహించాలి. ఇందులో ప్రజలను భాగస్వాములను చేయాలి. ఒక దేశం సంస్కృతి సంప్రదాయాల గురించి మరో దేశంలోని ప్రజలు తెలుసుకోవాలి. దీంతో వారి మధ్య అనుబంధం మరింత పెరుగుతుంది. సినీ పరిశ్రమ విషయంలోనూ సహకారాన్ని ముందుకు తీసుకెళ్లాలి. ఉమ్మడి ఫిలిం ప్రొడక్షన్‌ను అభివృద్ధి చేయాలి. అలాగే పర్యటనలను ప్రోత్సహించాలి. ఇందుకోసం వీసా నిబంధనలు సరళతరం చేయాలి. రెండు దేశాలు ఈ%-%వీసా విధానం తీసుకురావాలి. అలాగే భారత్, రష్యాలకు చెందిన యూనివర్సిటీలు, విద్యా సంస్థల మధ్య భాగస్వామ్యం బలోపేతమయ్యేలా చర్యలు చేపట్టాలి. ఐక్యరాజ్యసమితిలో కీలక అంశాలపై ఉన్నతస్థాయి రాజకీయ దౌత్యం, సహకారాన్ని మరింత పెంపొందించుకోవాలి. యూఎన్ చార్టర్‌ను గౌరవించాలి. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో సమగ్ర సంస్కరణలు చేపట్టేలా ఉమ్మడిగా కృషి చేయాలి. అంతర్జాతీయ శాంతి, భద్రతకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేలా మండలిని ప్రభావవంతంగా తీర్చిదిద్దాలి. భద్రతా మండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం కల్పించాలి. ఇందుకు రష్యా సహకరిస్తుంది. జీ20 కూటమిలోనూ భారత్, రష్యా కలిసి పనిచేయాలి. అంతేకాకుండా 'బ్రిక్స్'లో సహకారాన్ని బలోపేతం చేసుకోవాలి. అణు సరఫరాదారుల గ్రూప్‌లో భారత్‌కు సభ్యత్వం కల్పించడానికి రష్యా సహకారం అందజేస్తుంది. ఉగ్రవాదం పెను ముప్పుగా మారింది. ఇదొక ఉమ్మడి సవాలు. ఉగ్రవాదంపై కలిసికట్టుగా పోరాటం చేయాల్సిందే. తీవ్రవాదం, సంస్థాగత నేరాలు, మనీ లాండరింగ్, ఉగ్రవాద కార్యకలాపాలకు ఆర్థిక వనరులు సమకూర్చే ముఠాలు, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా తదితర అంశాలపై పోరాటం కొనసాగించాలి. ఉగ్రవాదం ఎక్కడ ఏ రూపంలో ఉన్నా సరే అంతం చేయాలి. ఇందుకోసం ఐక్యరాజ్యసమితి లాంటి అంతర్జాతీయ సంస్థల్లో తీర్మానం చేసేలా ఒత్తిడి పెంచాలి.

# కావాలనే సంక్షోభం?



**న్యూఢిల్లీ**
దేశంలోనే అతిపెద్ద పౌర విమానయాన సంస్థ ఇండిగోలో సంక్షోభం కావాలనే సృష్టించారా? డీజీసీఏ నిబంధనల అమలుకు సమయం ఉన్నప్పటికీ తగిన ఏర్పాట్లు చేసుకోకుండా తాత్సారం చేశారా? నిబంధనలు అమల్లోకి వచ్చిన తర్వాత గందరగోళం సృష్టిస్తున్నారా? ఉద్దేశపూర్వకంగానే విమాన సర్వీసుల రద్దు, జాప్యం వంటి చర్యలతో ప్రయాణికులకు ఇబ్బందులు సృష్టించడం ద్వారా నిబంధనల సడలిం పు కోసం యాజమాన్యం ప్రయత్నించిందా? అంటే తాజా పరిణామాలు అవుననే అంటున్నాయి. పైలట్లు, క్యాబిన్ సిబ్బంది, గ్రౌండ్ స్టాఫ్ సహా ఇండిగో సిబ్బంది సంతకాలు చేసి, రాసినట్లుగా పేర్కొంటున్న ఓ బహిరంగ లేఖ ఈ అనుమానాలకు బలం చేకూర్చుతోంది. శుక్రవారం వెలుగులోకి వచ్చిన ఈ లేఖ వైరల్‌గా మారింది. ఈ సంక్షోభానికి కారణం కేవలం నిర్వహణలో వైఫల్యం కాదని.. ప్రణాళికలు, ఫ్రంట్‌లైన్ ఉద్యోగుల రక్షణలో వైఫల్యమని ఇండిగో సిబ్బంది లేఖలో పేర్కొన్నారు. సంక్షోభానికి కారణమైన నిర్ణయాలు తీసుకున్న వారంతా తాజా పరిణామాలకు దూరం గా ఉన్నారని.. ఇందుకు సంబంధంలేని ఉద్యోగులు మాత్రం ప్రయాణికుల ఆగ్రహాన్ని చవిచూస్తున్నారని వాపోయారు. డీజీసీఏ నిబంధనలు అమల్లోకి వచ్చిన సమయంలోనే భారీగా విమాన సర్వీసులు రద్దవడం యాదృచ్ఛికం కాదని.. దీని వెనకున్న కారణాలను విస్మరించరాదన్నారు. సంక్షోభాన్ని సృష్టించి, డీజీసీఏ నిబంధనల సడలింపు కోసమే నిర్వహణా వైఫల్యం జరిగినట్లుగా ఉందని అభిప్రాయపడ్డారు. ఈ వ్యవహారంలో ఫ్రంట్‌లైన్ సిబ్బందిని వాడుకొని, వారి సమస్యలను పరిష్కరించుకున్నట్లుగా కనిపిస్తోందని పేర్కొన్నారు. డీజీసీఏ మీద ఒత్తిడి తెచ్చే వ్యూహంలో భాగంగానే ఇదంతా చేస్తున్నట్లుగా ఉందని.. ఈ విషయంలో యాజమాన్యం పారదర్శకంగా వ్యవహరించాలని, ఫ్రంట్‌లైన్ సిబ్బంది తప్పేంలేదని ప్రయాణికులకు తెలియజేయాలని అభిప్రాయపడ్డారు. ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతంకాకుండా చూడాలన్నారు.

**డీజీసీఏ కీలక నిర్ణయం**
ఇండిగో విమాన సర్వీసుల సంక్షోభంతో డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) పైలట్ల విధులకు సంబంధించి ఇండిగోకు ఊరట కల్పించేలా పైలట్ల వారాంతపు విశ్రాంతి (వీక్లీ రెస్ట్) నిబంధనలో మార్పులు చేస్తూ శుక్రవారం ఓ ప్రకటన చేసింది. వందలాది సర్వీసుల రద్దుతో సతమతమవుతున్న ఇండిగో.. నిబంధనలు సడలించాలంటూ డీజీసీఏను ఆశ్రయించిం ది. ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్స్ (ఎఫ్‌డీటీఎల్) నుంచి ఉపశమనం కల్పించాలని కోరిం ది. దీంతో పైలట్ల విధులకు సంబంధించి తాజా మార్పు లు చేపట్టింది. ఇవి తాత్కాలికం మాత్రమేనని పేర్కొంది. గతంలో పైలట్లకు వారంలో విశ్రాంతి సమయాన్ని 36గంటల నుంచి 48గంటలకు పెంచగా ఇప్పుడు ఈ వీక్లీ రెస్ట్‌ను సెలవుగా పరిగణించనున్నట్లు డీజీసీఏ ప్రకటించింది. అంతకుముందు, డీజీసీఏ కొత్త నిబంధనల ప్రకారం..వీక్లీ రెస్ట్‌ను సెలవుగా పరిగణించే అవకాశం లేదు. వీక్లీ రెస్ట్ పీరియడ్, సెలవులను వేర్వేరుగా చూసేవారు. పైలట్ల అలసట సమస్య పరిష్కారానికి ఈ కఠిన నిబంధనలు తెచ్చారు. కానీ, ఇండిగో విమానాల రద్దు నేపథ్యంలో ఈ నిబంధనను కాస్త సడలించారు. ఇక, పైలట్ల రాత్రి విధులపై ఉన్న నిబంధనల విషయంలో డీజీసీఏ.. ఇండిగోకు భారీ ఉపశమనం కల్పించింది. పైలట్లు వరసగా రెండు కంటే ఎక్కువ రాత్రి షిఫ్ట్‌లు చేయకూడదనే నిబంధనను తాత్కాలికంగా ఉపసంహరించుకున్నట్లు తెలిపింది. ఇండిగో పైలట్లు వారంలో ఆరు నైట్ డ్యూటీలు నిర్వహించే అవకాశాన్ని కల్పించింది. ప్రస్తుత గందరగోళాన్ని నివారించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఈ మినహాయింపులు వచ్చే ఫిబ్రవరి 10వరకు అమల్లో ఉంటాయని, ప్రతి 15 రోజులకోసారి వీటిపై సమీక్ష నిర్వహిస్తామని పేర్కొంది. ఇండిగో వ్యవహారంపై కేంద్ర పౌరవిమానయాన శాఖ ఉన్నతస్థాయి దర్యాప్తుకు ఆదేశించింది. పరిస్థితులను సమీక్షించేందుకు నలుగురు సభ్యులతో కమిటీ ఏర్పాటు చేసింది. ఈ కమిటీ విమానాల రాకపోకల్లో అంతరాయాలకు కారణాలను గుర్తించడం, ఎఫ్‌డీటీఎల్ నిబంధనలనుగుణంగా మానవ వనరుల సర్దుబాటు, రోస్టర్‌ను తయారు చేస్తున్నారా?లేదా? అన్నది పరిశీలించడం వంటి పనులు చేయాలి. 15 రోజుల్లోగా డీజీసీఏకు నివేదికను సమర్పించాలి. కేంద్ర పౌర విమానయాన శాఖ ఇండిగో సంక్షోభం నేపథ్యంలో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది.

**ఇండిగోపై చర్యలు తీసుకుంటాం: రామ్మోహన్**
ఇండిగో సంక్షోభం అతి త్వరలోనే సమసిపోతుందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు చెప్పారు. ప్రభుత్వ చర్యల కారణంగా వచ్చే మూడు రోజుల్లో ఇండిగో విమాన సర్వీసులన్నింటినీ పునరుద్ధరించే అవకాశం ఉందన్నారు. ఎఫ్‌డీటీఎల్ నిబంధనలను దేశంలోని విమానయాన సంస్థలన్నీ అమలు చేస్తున్నాయని, వాటికెలాంటి ఇబ్బందులూ లేవని.. ఒక్క ఇండిగోలోనే సమస్యలు తలెత్తాయని గుర్తుచేశారు. తప్పంతా ఇండిగో యాజమాన్యానిదేనన్నారు. "సంస్థపై తప్పనిసరిగా చర్యలు తీసుకుంటాం. ప్రయాణికులకు మెరుగైన సేవలందేలా చూడడం మా విధి. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యతా మాదే. దర్యాప్తు అనంతరం కచ్చితంగా చర్యలు తీసుకుంటాం"అని రామ్మోహన్‌నాయుడు స్పష్టం చేశారు. కాగా ఇండిగోకు ఊరట కల్పించేందుకు డీజీసీఏ నిబంధనలను సడలించడంపై పైలట్ల సంఘాలు అభ్యంతరం వ్యక్తం చేశాయి. ఇది ప్రమాదకర పరిస్థితులకు దారి తీస్తుందని పేర్కొన్నాయి. కాగా ఇండిగో సంక్షోభం కారణంగా నాలుగో రోజూ ప్రయాణికులకు ఇబ్బందులు తప్పలేదు. శుక్రవారం ఇండిగో వెయ్యికి పైగా విమాన సర్వీసులను రద్దు చేసింది. ఢిల్లీ నుంచి బయల్దేరాల్సిన అన్ని విమానాలూ (దాదాపు 235) రద్దయ్యాయి. శంషాబాద్ విమానాశ్రయంతోపాటు దేశం లోని ప్రధాన నగరాల్లో ఇండిగో ప్రయాణికుల పరిస్థితి దారుణంగా మారింది. శుక్రవారం శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి రాకపోకలు సాగించాల్సిన 155 విమాన సర్వీసులు రద్దయ్యాయి. ముంబై నుంచి 104, బెంగళూరు నుంచి 102 విమానాలు రద్దయ్యాయి. కాగా ఈ నెల 10–15 నాటికి విమాన సర్వీసులు సాధారణ స్థితికి చేరుకునే అవకాశం ఉందని ఇండిగో సీఈవో పీటర్ ఎల్బర్స్ తెలిపారు. శనివారం 1000కన్నా తక్కువ విమానాలే రద్దవుతాయని భావిస్తున్నామన్నారు.

**భారీగా పైలట్ల కొరత..**
దేశంలో విమాన పైలట్ల కొరత భారీగా ఉంది. డీజీసీఏ ప్రకారం 26,500 మంది లైసెన్స్‌డ్ పైలట్లు ఉన్నారు. కానీ, వీరిలో భారత్‌లో విమానయాన సంస్థల్లో పనిచేస్తున్నవారు 11,700 మందే. వేతనాలు ఎక్కువగా వస్తుండడంతో కొందరు విదేశాలకు వెళ్లారు. మరికొందరు వివిధ కారణాలతో క్రియాశీలంగా లేరు. ఇండిగోలో ఏ320 విమానాలను నడిపేందుకు 2422 మంది కెప్టెన్లు, 2153 మంది ఫస్ట్ ఆఫీసర్లు కావాల్సి ఉండగా.. 2357 మంది కెప్టెన్లే ఉన్నారు. ఫస్ట్ ఆఫీసర్లు మాత్రం 2,194 మంది ఉన్నారు. ఒక స్వల్పకాలిక నివేదిక ప్రకారం భారత్‌లోని విమానయాన సంస్థలకు 2030 నాటికి 22,400 మంది పైలట్లు కావాలి. కానీ, ప్రస్తుతం మనదేశంలో విధుల్లో ఉన్న లైసెన్స్‌డ్ పైలట్లు 11,700 మందే!

## కేంద్రం ఏకపక్ష పోకడల ఫలితమిది



**న్యూఢిల్లీ**
విమానయాన సంస్థ 'ఇండిగో'లో తలె త్తిన గందరగోళ పరిస్థితులపై కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ స్పందించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ ఏకపక్ష పోకడల వల్లే ఈ సంక్షోభం ఏర్పడిందన్నారు. 'ప్రతి రంగంలోనూ ఆరోగ్య కర మైన పోటీ ఉండాలే తప్ప, మ్యాచ్– ఫిక్సింగ్ ఏకపక్ష పోకడలు తగవు. విమానాల ఆలస్యం, సర్వీసుల రద్దు తదితరాలతో సామాన్య భారతీయులు ఇందుకు మూల్యం చెల్లిస్తున్నారు'అని శుక్రవారం ఆయన ఎక్స్‌లో పేర్కొన్నారు. దీంతోపాటు ఆయన గతేడాది వార్తా పత్రికకు రాసిన కథనాన్ని షేర్ చేశారు. ఈస్టిండియా కంపెనీ 150 క్రితమే మూతపడినా అది మరో రూపంలో తిరిగి అవతరించిందంటూ అందులో ఆయన పేర్కొ న్నారు. కాంగ్రెస్ పవన్ ఖేరా కూడా ఇండిగో సమ స్యకు ప్రభుత్వమే కారణమని మండిపడ్డారు. 'ఇద్ద రు వ్యక్తులు పార్టీని నడుపుతున్నారు. ఇద్దరే ప్రభు త్వాన్నీ నిర్వహిస్తున్నారు. ఇద్దరు వ్యక్తులే వ్యాపా రాలను శాసిస్తున్నారు. ఇప్పుడు జరుగుతు న్నదంతా ఇదే'అని ఆయన ఎక్స్‌లో వ్యాఖ్యానించారు.

## జమిలికి అసెంబ్లీల ఆమోదం అవసరం లేదు!'



**న్యూఢిల్లీ**
'ఒక దేశం– ఒకేసారి ఎన్నికలు' లక్ష్యంతో దేశంలో జమిలి ఎన్నికలు నిర్వహించేందుకు ప్రవేశపెడుతున్న బిల్లులకు రాష్ట్రాల శాసనసభల ఆమోదం అవసరం లేదని లా కమిషన్.. సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ)కి తెలిపింది. ప్రతిపాదిత బిల్లులు రాజ్యాంగంలోని మౌలిక స్వరూపాన్ని మార్చేందుకు ఏమీ ప్రయత్నించడం లేదని పేర్కొంది. సమాఖ్య నిర్మాణానికి భంగకరమయ్యేలా రాజ్యాంగ నిబంధనల్నీ మార్చడం లేదని స్పష్టం చేసింది. ఈ బిల్లులకు సంబంధించి ఇప్పటికే పలు వర్గాలతో చర్చించిన జేపీసీ.. గురువారం లా కమిషన్‌తో కూడా విస్తృత చర్చలు జరిపింది. మరో రెండు నెలల్లో మరింత మంది నిపుణులు, సంస్థలతో చర్చలు జరిపిన తర్వాత నివేదికను రూపొందించి వచ్చే బడ్జెట్ సమావేశాలలోపు సమర్పించనుంది. ఈ నివేదికను బడ్జెట్ సమావేశాల్లో పార్లమెంటులో ప్రవేశపెట్టే అవకాశాలున్నాయి. కాగా, రాజ్యాంగంలోని 368వ అధికరణ కింద జమిలి ఎన్నికల నిర్వహణకు రాష్ట్రాల ఆమోదం అవసరం లేదని 23వ లా కమిషన్ చైర్మన్ జస్టిస్ దినేశ్ మహేశ్వరి.. జేపీసీ సభ్యులకు వివరించారు. ఈ రాజ్యాంగ సవరణకు కనీసం 50 శాతం అసెంబ్లీలు ఆమోదించాల్సిన అవసరమేదీ లేదన్నారు. జమిలి ఎన్నికల కోసం ప్రవేశపెట్టే ప్రతిపాదనలన్నీ రాజ్యాంగ పరిమితుల్లోనే ఉన్నాయని, లోక్‌సభ, శాసనసభల ఎన్నికల షెడ్యూలును ఒకే తేదీల్లో నిర్ణయించడం వల్ల ప్రజల ఓటు హక్కుకేమీ నష్టం వాటిల్లదన్నారు.

**కాలపరిమితిపై ఆందోళన వద్దు..**
లోక్‌సభ, శాసనసభల కాలపరిమితికి సంబంధించి ఆందోళన కూడా అవసరం లేదని జేపీసీ సభ్యులకు లా కమిషన్ తెలిపింది. రాష్ట్ర శాసనసభల ఎన్నికలకు సంబంధించి కూడా చట్టాలు చేసే అధికారం పార్లమెంటుకే ఉందని తెలిపింది. అందువల్ల ఈ మేరకు బిల్లులు చేసే అధికారం పార్లమెంట్‌కే ఉంటుందని స్పష్టం చేసింది. 82ఏ(3), 82ఏ(5) క్లాజుల కింద ఎన్నికల కమిషన్‌కు విస్తృత అధికారాలు కల్పించడంపై వచ్చిన సందేహాలను కమిషన్ నివృత్తి చేసింది. రాజ్యాంగంలోని 324 అధికరణ కింద ఇప్పటికే ఎన్నికల కమిషన్‌కు విస్తృత అధికారాలున్నాయని, ఇప్పటికే ఉన్న కమిషన్ అధికారాలను సంబంధిత క్లాజులు మరింత స్పష్టీకరిస్తాయని వివరించింది. అయితే తమ ప్రశ్నలకు లా కమిషన్ సభ్యులు సంతృప్తికరమైన సమాధానాలు ఇవ్వలేకపోయారని ప్రతిపక్ష సభ్యుడొకరు అన్నారు. ఒకేసారి ఎన్నికలు జరిగితే ప్రజలు లోక్‌సభ ఎన్నికల్లో, అసెంబ్లీ ఎన్నికల్లో వేర్వేరుగా ఓటు వేసే అవకాశాలు ఉండకపోవచ్చునని, దీంతో ఓటు వేసిన తర్వాత సమీక్షించుకునే అవకాశం ఉండదని తాము చెప్పినట్లు తెలిపారు.

## పంజాబ్ రైతుల రైల్ రోకో

**హోషియార్‌పూర్/ఫిరోజ్‌పూర్**
పంజాబ్‌లో రైతులు తమ డిమాండ్ల సాధనకు శుక్రవారం రెండు గంటలపాటు రైల్ రోకో చేపట్టారు. రైళ్ల రాకపోకలను అడ్డగించిన పలువురు రైతులను పోలీసులను అదుపులోకి తీసుకుని, అనంతరం విడుదల చేశారు. నిరసనల కారణంగా పలు రైళ్లు ఆలస్యంగా నడిచాయి. రైళ్ల రద్దు, దారి మళ్లింపు వంటివి మాత్రం లేవని అధికారులు తెలిపారు. కేంద్రం ప్రతిపాదించిన విద్యుత్ సవరణ బిల్లు%-%2025 రైతు వ్యతిరేకమని, విద్యుత్ వ్యవస్థలను ప్రైవేటీకరణ, కేంద్రీకరణ చేయడమే బిల్లు ఉద్దేశమని రైలు సంఘాలు విమర్శిస్తున్నాయి. పంటల కనీస మద్దతు ధర(ఎంఎస్‌పీ)కి చట్టబద్ధత కల్పించాలని కూడా డిమాండ్ చేస్తున్నాయి. వీటిపై శుక్రవారం మధ్యాహ్నం ఒంటి గంట నుంచి మూడు గంటల మధ్యలో 19 జిల్లాల పరిధిలో 26 చోట్ల రైల్ రోకోలు చేపట్టాలని కిసాన్ మజ్దూర్ మోర్చా(కేఎంఎం) రైతులకు పిలుపునిచ్చింది. దీంతో, కేఎంఎంతోపాటు అనుబంధ సంఘాలకు చెందిన నేతలు, కార్యర్తలు పలు ప్రాంతాల్లో రైలు పట్టాలపై బైఠాయించారు. ప్రతిపాదిత విద్యుత్ బిల్లును ఉపసంహరించుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. ఇతర సమస్యలపైనా వారు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఫిరోజ్‌పూర్ జిల్లాలో రైలు పట్టాలపై ఆందోళనకు దిగిన రైతులు పోలీసులతో తలపడ్డారు. ఫిరోజ్‌పూర్‌లో కిసాన్ మజ్దూర్ సంఘర్ష్ కమిటీ(కేఎంఎస్‌సీ) శ్రేణులు బస్తి టాంకా వాలీ రైల్వే క్రాసింగ్ వద్ద రైలు పట్టాలను దిగ్బంధించారు. పోలీసులు వారిని చెదరగొట్టేందుకు ప్రయత్నించారు. కొన్ని చెట్ల కొందరు రైతులను అదుపులోకి తీసుకున్నారు. కొద్దిసేపటి తర్వాత వారిని విడిచిపెట్టారు. రైలు పట్టాలపై బైఠాయించేందుకు జలంధర్ రైల్వే స్టేషన్ వైపు వెళ్తున్న రైతులను పోలీసులు బారికేడ్లతో నిలువరించారు. రైతుల ఆందోళనల కారణంగా పలు ప్రాంతాల్లో రైళ్లు కొద్దిసేపు నిలిచిపోయాయి.

## బిజినెస్

### వడ్డీ రేట్లను తగ్గించిన ఆర్బీఐ



లోన్లు తీసుకున్న వారికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తీపి కబురు చెప్పింది. ఈ మేరకు తాజాగా జరిగిన ద్రవ్య పరపతి సమీక్షలో తీసుకున్న నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా ఇవాళ అధికారికంగా ప్రకటించారు.దేశంలోని ఆర్థిక వృద్ధి, ద్రవ్యోల్బణాన్ని దృష్టిలో ఉంచుకొని రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గిస్తున్నట్లుగా తెలిపారు. ఈ పరిణామంతో ప్రస్తుతం 5.50 శాతంగా ఉన్న రెపో రేటు 5.25 శాతానికి తగ్గనుంది. ప్రస్తుతం 3.35 శాతంగా ఉన్న రివర్స్ రెపో రేటులో ఎలాంటి మార్పు లేదు. అదేవిధంగా క్యాష్ రిజర్వ్ రేషియో యథాతథంగా ఉండగా, ద్రవ్యోల్బణం అంచనా 4.2 శాతం వద్దే కొనసాగనుంది. ఆర్‌బీఐ తాజా నిర్ణయంతో హెూమ్ లోన్, కారు లోన్, పర్సనల్ లోన్‌లపై వడ్డీ రేట్లు మరింత తగ్గే అవకాశం ఉంది. కాగా, ఇప్పటికే వరుసగా రెండోసారి రెపో రేటు తగ్గడం విశేషం. ఈ సందర్భంగా ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాట్లాడుతూ.. జీడీపీ వృద్ధి అంచనా 2025-26లో 6.5 శాతం నుంచి 6.7 శాతానికి పెంచినట్లు తెలిపారు. ఆర్థిక వృద్ధిని మరింత ఊపందుకోవడానికి, ప్రజలకు చౌకైన రుణాలు అందేలా ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. తాజా వడ్డీ రేట్ల తగ్గింపుతో దేశవ్యాప్తంగా బ్యాంకులు తమ లోన్ వడ్డీ రేట్లను త్వరలోనే సవరించనున్నాయి. సామాన్యుడికి ఇది గొప్ప ఊరట కలిగించే నిర్ణయంగా ఆర్థిక నిపుణులు అభివర్ణిస్తున్నారు.

### ఫుడ్ డెలివరీ సేవలను తాత్కాలికంగా నిలిపేసిన ఓలా




ప్రముఖ క్యాబ్ సేవల ప్లాట్‌ఫామ్ ఓలా కన్స్యూమర్ తన ఫుడ్ డెలివరీ కార్యకలాపాలను తాత్కాలికంగా నిలిపేసినట్టు తెలుస్తోంది. యాప్‌ను అప్‌డేట్ చేసిన తర్వాత ఓలా ఫుడ్స్ సేవలు ఇకపై అందుబాటులో లేవని కనిపిస్తున్నట్టు మనీకంట్రోల్ తన కథనంలో పేర్కొంది. యాప్ పాత వెర్షన్‌లో సైతం ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్(ఓఎన్‌డీసీ) ద్వారా పనిచేసే క్లౌడ్ కిచెన్ వ్యాపార ఆర్డర్లను కూడా తీసుకోవడంలేదు. అయితే, రైడ్-హెయిలింగ్ యాప్ ఓలా ఫుడ్స్‌ను పునఃప్రారంభిస్తుందా లేదా వ్యాపారాన్ని పూర్తిగా వదిలివేస్తుందా అనేది స్పష్టంగా తెలియదు. గడిచిన రెండేళ్ల కాలంలో ఓలా క్యాబ్ సేవలు, ఈ-స్కూటర్ల తయారీ మినహా వివిధ వ్యాపారాలను ప్రారంభించి, తర్వాత మూసేసింది. ముఖ్యంగా యూజ్‌డ్ కార్ల విభాగం ఓలా కార్స్, ఓలా డ్యాష్, క్విక్ కామర్స్ విభాగంలోనూ పలీట్ ప్రాజెక్టుల రూపంలో కొంతకాలం నిర్వహించింది. ఫుడ్ డెలివరీ విభాగంలో ఓలా చేసిన మొదటి ప్రయత్నం ఇది మాత్రమే కాదు. భవిష్ అగర్వాల్ నేతృత్వంలోని ఈ సంస్థ మొదట 2015లో ఈ వ్యాపారంలోకి అడుగుపెట్టింది. 2019లో, ఇది ఓలా ఫుడ్స్‌ను క్లౌడ్-కిచెన్‌గా ఇన్-హౌస్ బ్రాండ్‌లతో, ఓలా లాజిస్టిక్స్ నెట్‌వర్క్ ద్వారా డెలివరీలు చేసింది. ఆ తర్వాత 2023లోనూ కంపెనీ ప్రభుత్వ ఓఎన్‌డీసీలో చేరి తన క్యాబ్ సేవల యాప్ ద్వారానే ఫుడ్ డెలివరీ సేవలను అందించింది. 2024 డిసెంబర్ నాటికి 100 నగరాలకు ఫుడ్ డెలివరీ సేవలను విస్తరించింది. అయితే, పరిమిత ఆర్డర్‌ల కారణంగా ఓలా ఈ సేవలను నిలిపివేసింది.

# దేశ జీడీపీ వృద్ధి అంచనాను 7.4 శాతానికి పెంచిన ఫిచ్




ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి భారత జీడీపీ వృద్ధి అంచనాలను గణనీయంగా పెంచుతున్నట్టు ప్రముఖ రేటింగ్ సంస్థ ఫిచ్ రేటింగ్స్ గురువారం ప్రకటనలో తెలిపింది.దేశంలో వినియోగం వ్యయం పుంజుకోవడం, జీఎస్టీ సంస్కరణల ద్వారా సెంటిమెంట్ మెరుగుపడటంతో 2025-26కి సంబంధించి దేశ జీడీపీ 6.9 శాతం నుంచి 7.4 శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ద్రవ్యోల్బణం తగ్గడం వల్ల డిసెంబర్‌లో మరో పాలసీ రేటు కోతకు అవకాశం ఉందని అభిప్రాయపడింది. ఇప్పటికే 2025లో భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) 2025లో ఇప్పటివరకు 100 బేసిస్ పాయింట్ల కోత విధిస్తూ, రెపో రేటును 5.25 శాతానికి చేర్చింది. ఇప్పటికే జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో జీడీపీ వృద్ధి 8.2 శాతంగా పెరిగింది. అంతకుముందు ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో 7.8 శాతం కంటే ఎక్కువ వృద్ధి నమోదవడం విశేషం. ఇక, ఈ ఆర్థిక సంవత్సరంలో చివరి త్రైమాసికానికి వృద్ధి నెమ్మదించవచ్చు. అయినప్పటికీ పూర్తి ఆర్థిక సంవత్సరానికి తాము వృద్ధి అంచనాను 6.9 శాతం నుంచి 7.4 శాతానికి సవరిస్తున్నామని డిసెంబర్ నెలకు సంబంధించిన గ్లోబల్ ఎకనమిక్ ఔట్‌లుక్ నివేదికలో ఫిచ్ పేర్కొంది. ఈ ఏడాది భారత వృద్ధికి ప్రజల ఖర్చు ధోరణి ఎక్కువగా దోహదపడింది. దీనికి కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ 2.0 సంస్కరణలు మరింత మద్దతిచ్చాయని ఫిచ్ వెల్లడించింది.

# రూపాయి పతనంతో ఫ్రిడ్జ్‌లు, ఏసీల ధరలను పెంచే యోచనలో కంపెనీలు




గత కొన్ని ట్రేడింగ్ సెషన్లలో భారత కరెన్సీ రూపాయి విలువ రికార్డు స్థాయికి పతనమైంది. దీంతో అమెరికా డాలరుతో పోలిస్తే రూపాయి రూ.90 దాటింది. ఈ క్రమంలో క్షీణిస్తున్న రూపాయి విలువ ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ఎయిర్ కండిషనర్ల నుంచి టెలివిజన్ ప్యానెల్‌ల వరకు ఉత్పత్తుల ధరలను 10 శాతం వరకు పెంచాలని కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ సంస్థలు భావిస్తున్నాయి. రూపాయి విలువ తగ్గడంతో పాటు, కంపెనీలు మెమరీ చిప్‌లకు సంబంధించి ముడిసరుకు ఖర్చులు, పెరుగుతున్న రాగి, ప్లాస్టిక్, ఇతర ముడిసరుకుల ఖర్చులను కూడా పరిశీలిస్తున్నాయి. దీనివల్ల పూర్తిగా తయారీలో ఖర్చులు ఎక్కువగా మారుతున్నాయని కంపెనీ చెబుతున్నాయి. ఫలితంగా స్మార్ట్‌ఫోన్‌లు, ల్యాప్‌టాప్‌లు, టీవీలు, రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషీన్లు, ఎయిర్ కండిషనర్లు, ఇతర పెద్ద గృహోపకరణాల కంపెనీలు తీవ్రంగా దెబ్బతినే అవకాశం ఉన్నాయి. వివిధ బ్రాండ్‌ల కింద టీవీలను సరఫరా చేసే తయారీ కంపెనీ ఇప్పటికే 7-10 శాతం మేర ధరలను పెంచుతున్నట్టు ప్రకటించగా, ప్రముఖ గృహోపకరణాల తయారీ కంపెనీ తన రిఫ్రిజిరేటర్లు, ఏసీల ధరలను 5-7 శాతం పెంచాలని చూస్తోంది. ఈ పెంపు ప్రభావాన్ని ప్రజలు రాబోయే వారాల్లో లేదా 2026 ప్రారంభంలో చూడవచ్చని పరిశ్రమ వర్గాలు పేర్కొన్నాయి.

# సిరీస్ ఎవరి సొంతం!

**నేడు వైజాగ్‌లో భారత్, దక్షిణాఫ్రికా చివరి వన్డే**

**గెలిచిన జట్టుకు దక్కనున్న సిరీస్ ఉత్సాహంగా సఫారీలు, ఒత్తిడిలో భారత్**

**మధ్యాహ్నం గం.1:30 నుంచి స్టార్ స్పోర్ట్స్, జియో హాట్‌స్టార్‌లలో ప్రత్యక్ష ప్రసారం**



**విశాఖపట్నం:**
భారత పర్యటనకు వచ్చిన ఏ విదేశీ జట్టయినా ఒకే టూర్‌లోని రెండు ఫార్మాట్ (టెస్టు, వన్డే)లలో మన టీమ్‌పై సిరీస్‌లు గెలుచుకోవడం 1986%-%87 తర్వాత మళ్లీ జరగలేదు. ఇప్పుడు అలాంటి మరో అవమానకర రికార్డును ప్రస్తుత భారత జట్టు నెలకొల్పే ప్రమాదం ఉంది. సఫారీల చేతుల్లో ఇప్పటికే టెస్టు సిరీస్‌లో క్లీన్‌స్వీప్‌నకు గురైన టీమిండియా... ఇప్పుడు వన్డేల్లోనూ సిరీస్ కోల్పోకూడదని పట్టుదలగా ఉంది. ఈ నేపథ్యంలో భారత్, దక్షిణాఫ్రికా మధ్య ఆఖరి పోరుకు రంగం సిద్ధమైంది. గత రెండు మ్యాచ్‌లలో ఫలితాన్ని 'టాస్' శాసించడంతో ఈ సారైనా టాస్ గెలవాలని భారత్ కోరుకుంటోంది. మ్యాచ్ కూడా గెలిచి రాహుల్ బృందం సిరీస్‌ను సాధిస్తుందా అనేది చూడాలి.

భారత్, దక్షిణాఫ్రికా మధ్య తొలి రెండు వన్డేలు హెూరాహెూరీగా సాగాయి. భారీ స్కోర్లు నమోదైన ఈ మ్యాచ్‌లలో ఇరు జట్లు చెరో మ్యాచ్‌లో గెలిచి ప్రస్తుతం 1%-%1తో సమంగా ఉన్నాయి. నేడు వైఎస్ రాజశేఖరరెడ్డి ఏసీఏ%-%వీడీసీఏ స్టేడియంలో జరిగే మూడో వన్డేలో ఇరు జట్లు తలపడనున్నాయి.

ఈ మ్యాచ్‌లో గెలిచే జట్టు చేతికి సిరీస్ చిక్కుతుంది. గత రెండు మ్యాచ్‌లలో ప్రదర్శనను బట్టి చూస్తే ఇరు జట్లు సమఉజ్జీలుగా కనిపిస్తున్నాయి. అయితే ఈ పర్యటనలో లభిస్తున్న వరుస విజయాలు దక్షిణాఫ్రికా బృందంలో మరింత ఆత్మవిశ్వాసం పెంచగా... స్వదేశంలో వన్డే సిరీస్‌ను కాపాడుకోవాల్సిన ఒత్తిడిలో భారత్ బరిలోకి దిగుతోంది.

**జైస్వాల్‌పై దృష్టి...**

తొలి రెండు మ్యాచ్‌లలో రెండు సెంచరీలు సాధించి కోహ్లి అద్భుత ఫామ్‌లో ఉండటం భారత్‌కు ప్రధాన సానుకూలాంశం. రోహిత్ తొలి మ్యాచ్‌లో చెలరేగగా, రుతురాజ్ గత మ్యాచ్‌లో సెంచరీతో సత్తా చాటాడు. కెప్టెన్ రాహుల్ నిలకడైన ఆటతీరు కనబరుస్తున్నాడు. అయితే ఈ టాప్%-%5లో జైస్వాల్ ఒక్కడే విఫలమయ్యాడు. చివరి మ్యాచ్‌లోనైనా అతను రాణించాల్సిన అవసరం ఉంది. జడేజా, సుందర్ కూడా చెప్పుకోదగ్గ ప్రభావం చూపలేపోయారు. కుల్దీప్ ఫర్వాలేదనిపించగా, పేసర్లు హర్షిత్, అర్‌ష్దీప్, ప్రసిధ్ భారీగా పరుగులు సమర్పించుకుంటున్నారు. ముఖ్యంగా ప్రసిధ్ గత మ్యాచ్‌లో ఘోరంగా విఫలమైనా... టీమ్‌లో మరో ప్రత్యామ్నాయ పేస్ బౌలర్ అందుబాటులో లేకపోవడంతో అతడినే కొనసాగించక తప్పని పరిస్థితి. బౌలర్ల ప్రదర్శన పేలవంగానే ఉంటుండటంతో భారత్ విజయావకాశాలన్నీ బ్యాటర్ల ప్రదర్శనపైనే ఆధారపడి ఉన్నాయి.

**రెండు మార్పులతో...**

359 పరుగుల లక్ష్యాన్ని ఛేదించి రెండో వన్డే గెలవడం సఫారీల పట్టుదలకు నిదర్శనం. చేయాల్సిన రన్‌రేట్ పెరిగిపోతున్నా సరే... ఏ దశలోనూ జట్టు బ్యాటర్లు ఒత్తిడిని దరి చేరనీయలేదు. ప్రతీ ఒక్కరు పోరాడి సమష్టి ప్రదర్శనతో టీమ్‌ను విజయం వరకు తీసుకెళ్ళారు. మార్క్‌రమ్ సెంచరీతో ఫామ్‌లోకి రాగా, బవుమా మిడిలార్డర్‌లో మూలస్తంభం. రెండు వన్డేల్లోనూ విఫలమైన డికాక్ తన అనుభవంతో చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ ఆడాలని టీమ్ ఆశిస్తోంది. బ్రీట్‌కే, బ్రెవిస్, యాన్సెన్, బాష్ నిలకడగా ఆడుతుండటం జట్టుకు ప్రధాన బలం. గత మ్యాచ్‌లో కండరాల గాయంతో మధ్యలోనే తప్పుకున్న జోర్జి, బర్గర్ ఈ మ్యాచ్‌కు దూరం కాగా... వారి స్థానాల్లో బార్ట్‌మన్, రికెల్టన్ జట్టులోకి వస్తారు.

**టాస్ గెలిచేనా!**

సిరీస్‌లో తొలి రెండు మ్యాచ్‌లలో మంచు ప్రభావం చాలా కనిపించింది. రాత్రి సమయంలో బౌలింగ్ బాగా కష్టంగా మారిపోతోంది. టాస్ గెలిస్తే మ్యాచ్ గెలిచినట్లే అనే పరిస్థితి వస్తోంది. కాబట్టి టాస్ నెగ్గిన జట్టు ముందుగా ఫీల్డింగ్ ఎంచుకోవడం ఖాయం. అయితే ఈ విషయంలో చాలా కాలంగా భారత్‌ను దురదృష్టం వెంటాడుతోంది. భారత్ వరుసగా గత 20 వన్డేల్లో టాస్ ఓడిపోయింది! 2023 వన్డే వరల్డ్ కప్ సెమీఫైనల్ మ్యాచ్ తర్వాత భారత్ మళ్లీ టాస్ గెలవలేదు. ఈ సారైనా రాత మారుతుందా అనేది చూడాలి.

## స్పోర్ట్స్

### ఐసీసీ 'ప్లేయర్ ఆఫ్ ద మంత్' రేసులో షఫాలీ




**దుబాయ్:** భారత మహిళల క్రికెట్ జట్టు ఓపెనర్ షఫాలీ వర్మ ఐసీసీ 'ప్లేయర్ ఆఫ్ ద మంత్' రేసులో నిలిచింది. మహిళల విభాగంలో నవంబర్ నెలలో ఆమె ప్రదర్శనకు గాను అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) విడుదల చేసిన తుది జాబితాలో షఫాలీకి చోటు దక్కింది. భారత్ తొలిసారి మహిళల వన్డే ప్రపంచకప్ గెలుపొందడంలో షఫాలీ కీలకపాత్ర పోషించింది. దక్షిణాఫ్రికాతో జరిగిన ఫైనల్లో ఆమె 87 పరుగులతో పాటు రెండు కీలక వికెట్లు తీసింది. ప్రతీక రావల్ గాయపడటంతో అనూహ్యంగా సెమీస్, ఫైనల్ ఆడే అవకాశం దక్కగా ఏకంగా ఆల్‌రౌండ్ షోతో భారత వరల్డ్‌కప్ స్టార్ అయ్యింది. తాజాగా అవార్డు రేసులోనూ ఉంది. ఆమెతో పాటు ఈ అవార్డు కోసం ఈషా ఒజా (యూఏఈ), తిపత్చా పుతవాంగ్ (థాయ్‌లాండ్)లు కూడా పోటీ పడుతున్నారు. ఐసీసీ ప్రారంభించిన మహిళల ఎమర్జింగ్ నేషన్స్ ట్రోఫీలో (బ్యాంకాక్)లో వీళ్లిద్దరు నిలకడైన ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. ఇక పురుషుల విభాగంలో నవంబర్ నెలకు గాను సఫారీ స్పిన్నర్ హార్మర్, బంగ్లాదేశ్ బౌలర్ తైజుల్ ఇస్లామ్, పాకిస్తాన్ ఆల్‌రౌండర్ నవాజ్‌లు ఐసీసీ 'ప్లేయర్ ఆఫ్ ద మంత్' అవార్డు రేసులో ఉన్నారు. భారత గడ్డపై జరిగిన రెండు టెస్టుల సిరీస్‌ను దక్షిణాఫ్రికా నెగ్గడంలో హార్మర్ కీలక భూమిక పోషించాడు.

# అవకాశాన్ని ఆంధ్రకింగ్ వాడుకుంటాడా




రివ్యూస్, పబ్లిక్ టాక్ బాగున్నప్పటికీ ఆశించిన స్థాయిలో వసూళ్లు రాబట్టలేకపోయిన ఆంధ్రకింగ్ తాలూకా రెండో వారం నుంచి పికప్ ఆశిస్తున్నామని హీరో రామ్ తో పాటు టీమ్ మొత్తం అదే కాన్ఫిడెన్స్ చూపించడం తెలిసిందే. అయితే అఖండ 2 తాండవం పెద్ద ఎత్తున రిలీజ్ ఉండటంతో రామ్ చెప్పింది జరగదేమో అనుకున్నారందరూ. కానీ అనూహ్యంగా బాలయ్య సినిమా చివరి నిమిషంలో వాయిదా పడటంతో తెలుగు రాష్ట్రాల్లో వందలాది స్క్రీన్లకు అత్యవసరంగా ఫీడింగ్ అవసరమయ్యింది. దీంతో వారం చాలనుంకుని తీసేసిన థియేటర్లలో సైతం ఆంధ్రకింగ్ తాలూకాని కొనసాగించబోతున్నట్టు ట్రేడ్ సమాచారం.సరే ఇదంతా బాగానే ఉంది కానీ ఇప్పటికిప్పుడు ఆంధ్రకింగ్ తాలూకా ఏ మేరకు పికప్ అందుకుంటుందనేది చూడాలి. అఖండ 2 ఉందనే ఉద్దేశంతో ఇతర నిర్మాతలెవరూ తమ రిలీజులు ప్లాన్ చేసుకోలేదు. పోటీలో ఇబ్బంది అవుతుందని భావించి డిసెంబర్ 12కు వెళ్లిపోయారు. సో ఆడియన్స్ కి వేరే ఆప్షన్ లేకుండా పోయింది. మరీ అనూహ్యంగా కాకపోయినా డీసెంట్ గా పుంజుకున్నా ఆంధ్రకింగ్ తాలూకాకు కొత్త వీకెండ్ కలిసి వస్తుంది. ముఖ్యంగా కుటుంబ ప్రేక్షకులను కాస్త కదిలిస్తే మెరుగైన నెంబర్లు చూడొచ్చు. మైత్రి బృందం సరికొత్త ప్రమోషన్ ప్లాన్ లో ఉన్నట్టు అంతర్గతంగా వినిపిస్తోంది. ఒకరకంగా చెప్పాలంటే ఆంధ్రకింగ్ తాలూకాకి ఇది లాస్ట్ ఛాన్స్. మార్పు చూపించకపోతే ఇక చేతులు ఎత్తేసినట్టే. ఎందుకంటే డిసెంబర్ 12 కొత్త సినిమాలున్నాయి. ఒకవేళ సమస్య పరిష్కారం అయితే అఖండ 2నే రావొచ్చు. ఆపై ఓటిటి స్ట్రీమింగ్ దగ్గర ఉంటుంది కాబట్టి ఇంకెలాంటి అవకాశాలు ఉండవు.

# అన్నగారు వచ్చేలా లేరు



నిర్మాతలకు వచ్చే ఆర్థిక చిక్కులు పెద్ద రిలీజులను ఎంత ఇబ్బంది పెడతాయో అఖండ 2 విషయంలో చూస్తున్నాం. అయితే ఇలాంటి ప్రాబ్లమ్స్ మనకే కాదు పక్క రాష్ట్రాల ప్రొడ్యూసర్లు సైతం ఫేస్ చేస్తున్నారు. కార్తీ హీరోగా రూపొందిన వా వతియార్(తెలుగులో అన్నగారు వస్తారు) డిసెంబర్ 12 విడుదల కావాల్సి ఉంది. ఆ మేరకు అధికారిక ప్రకటన ఇచ్చి ప్రమోషన్లు మొదలుపెట్టారు. కానీ ఈలోగా మదరాసు హై కోర్టు దాన్ని ఆపుతూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. అర్జున్ లాల్ సుందర్ దాస్ అనే వ్యక్తి తనకు రావాల్సిన 21 కోట్ల 78 లక్షలకు సంబంధించి కేసు వేయడంతో ఇప్పుడీ చిక్కుముడి వచ్చింది. ఆ సొమ్మును చెల్లిస్తే అన్నగారు వస్తారుకి రూట్ క్లియర్ అవుతుంది. నిర్మాత జ్ఞానవేల్ రాజా కంగువ నుంచే పలు ఇబ్బందులు పడుతున్న వైనం గురించి మీడియాలో చాలా కథనాలు వచ్చాయి. అది డిజాస్టర్ కావడం తీవ్ర ప్రభావం చూపించింది. రెండో భాగం ఆగిపోయింది. స్వయంగా సూర్య బంధువు కావడంతో ఇప్పటిదాకా ఎలాంటి తీవ్ర పరిణామాలు చోటు చేసుకోలేదు. నిజానికి అన్నగారు వస్తారు చాన్నాళ్లుగా వాయిదా పడుతూ వస్తోంది. ఏదోలా అన్ని క్లియర్ చేసుకుని డిసెంబర్ కు రెడీ అయ్యారు. తీరా చూస్తే ఇప్పుడీ ట్విస్టు మళ్ళీ ఆగిపోయేలా చేసింది. ఇంకో వారం టైం ఉంది కాబట్టి పరిష్కారం చేస్తారేమో. కృతి శెట్టి హీరోయిన్ గా నటించిన అన్నగారు వస్తారుకి నలన్ కుమారస్వామి దర్శకత్వం వహించారు. కామెడీ టచ్ ఉన్న పోలీస్ ఆఫీసర్ గా కార్తీ ఇందులో విక్రమార్కుడు తరహా పాత్ర చేశాడు. ప్రోమోలు చూస్తే అదే అనిపిస్తోంది. ఇప్పటికైతే కార్తీ దీని గురించి స్పందించలేదు.

# నటనకు అవకాశం ఉన్న పాత్ర చేశా



హీరో శ్రీ నందు నటించిన చిత్రం 'సైక్ సిద్ధార్థ'. వరుణ్ రెడ్డి దర్శకత్వం వహించారు. స్పిరిట్ మీడియా, నందునెస్ కీప్ రోలింగ్ పిక్చర్స్ బ్యానర్లపై శ్రీ నందు, శ్యామ్ సుందర్ రెడ్డి తుడి సంయుక్తంగా నిర్మించారు. ఈనెల 12న ఈ సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ యామిని భాస్కర్ మీడియాతో ముచ్చటించారు. "నర్తనశాల' తర్వాత రెండేళ్లు గ్యాప్ వచ్చింది. డైరెక్టర్ వరుణ్ ఫ్రెండ్ ఈ కథ చెప్పాడు. డైవర్స్ తీసుకున్న అమ్మాయి, తనకు ఒక పిల్లాడు కూడా వుంటాడు. ఈ క్యారెక్టర్ చేస్తావా అని అడిగారు. కొత్తగా అనిపించింది. ఇలాంటి క్యారెక్టర్ ఇప్పటివరకు నేను చేయలేదు. తర్వాత డైరెక్టర్ వరుణ్‌ని కలిశాను. ఆయన కథ చెప్పిన విధానం నాకు చాలా నచ్చింది. వెరీ స్ట్రాంగ్ ఇండిపెండెంట్ విమెన్ క్యారెక్టర్ చేశాను. పర్ఫార్మెన్స్‌కి చాలా స్కోప్ ఉంది. కచ్చితంగా ఈ సినిమా తర్వాత నాకు మరిన్ని అవకాశాలు వస్తాయనే నమ్మకం ఉంది. ఈ సినిమా టీజర్, ట్రైలర్ బయటకు వచ్చిన తర్వాత అర్జున్ రెడ్డితో పోలికలు ఉన్నాయని చాలా మంది అన్నారు. అయితే పోస్టర్ లుక్కు అలా ఉంటుందేమో కానీ ఈ కథకు అర్జున్ రెడ్డికి సంబంధం లేదు. అర్జున్ రెడ్డి, సిద్ధార్థ ఈ రెండు క్యారెక్టర్స్ టోటల్ డిఫరెంట్. ఇందులో నా క్యారెక్టర్ పేరు శ్రావ్య. ఒక హానికరమైన రిలేషన్ నుంచి బయటకు వచ్చి స్వతహాగా బతకాలను కుంటుంది. ఇదే సమయంలో సిద్ధార్థకి బ్రేక్ అప్ అయి ఉంటుంది. తను అన్ని వదిలేసి ఒక బస్తీలో ఉండడానికి వస్తాడు. అక్కడ మేము కనెక్ట్ అవుతాము. అప్పుడు ఒక ప్రేమ కథ మొదలవుతుంది. అక్కడి నుంచి చాలా బ్యూటీఫుల్ జర్నీ ఉంటుంది. ఇది ఒక సహజమైన ప్రేమ కథ. అందరూ రిలేట్ అయ్యేలా ఉంటుంది' అని కథానాయిక యామిని భాస్కర్ చెప్పారు.



# సాయిపల్లవి నిర్ణయాలు అందుకే ఆలస్యం

గ్లామర్ షో చేయకుండా నటననే నమ్ముకుని హీరోయిన్ గా నెగ్గుకురావడం చాలా కష్టం. రెగ్యులర్ పాత్రలకు దూరంగా ఉంటానంటే కెరీర్ ముందుకు వెళ్ళదు. కానీ ఈ థియరీ తప్పని రుజువు చేసిన నాయికగా సాయిపల్లవి స్థానం ఎప్పుడూ ప్రత్యేకంగా ఉంటుంది. రామాయణలో సీతగా నటించిన తర్వాత తను కొత్తగా కమిట్ అయిన ప్రాజెక్టులు లేవు. రజనీకాంత్ హీరోగా కమల్ హాసన్ నిర్మించబోయే సినిమాలో తనను అడిగారట కానీ ఇంకా గ్రీన్ సిగ్నల్ రాలేదని చెన్నై టాక్. పారితోషికంగా పదిహేను కోట్లు అడగటంతో పాటు కాసిన్ని ఎక్కువ డిమాండ్లు పెట్టినందు వల్లే పెండింగ్ లో ఉందనే గాసిప్ తిరుగుతోంది.ఇది కాకుండా వెట్రిమారన్ తీస్తున్న అరసన్ కోసం సాయిపల్లవినే అడిగారట. పెర్ఫార్మన్స్ అవసరమైన క్యారెక్టర్ కావడంతో ఆమె మీదే హీరో శింబు సైతం ఆసక్తి చూపించాడట. ఇది కూడా ఇంకా తేలలేదు. నాలుగు వేల కోట్ల బడ్జెట్ తో రూపొందిన రామాయణలో తన పాత్ర ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తేవడం ఖాయమని నమ్ముతున్న సాయిపల్లవి ఆపై చేయబోయే సినిమాల విషయంలో తొందరపడకూడదని భావిస్తోందట. అందుకే డెసిషన్లు లేట్ అవుతున్నాయని సన్నిహితుల మాట. రామాయణ మొదటి భాగం పూర్తయిపోయింది. సెకండ్ పార్ట్ కొంచెం అవ్వగా మిగిలింది త్వరలోనే రీ స్టార్ట్ చేయబోతున్నారు. లైఫ్ టైం సీత లాంటి రోల్స్ చేశాక ఏ హీరోయిన్ అయినా డోలాయమానంలో పడటం సహజం. అయితే ఆదిపురుష్ తర్వాత కృతి సనన్, శ్రీరామ రాజ్యం తర్వాత నయనతార తమ రెగ్యులర్ పంథాలో హీరోయిన్లుగా కొనసాగుతున్నారు.



# అందమైన అనుబంధానికి ప్రతీక..

హీరో నాగ శౌర్య నటిస్తున్న యాక్షన్ ఎంటర్టైనర్ 'బ్యాడ్ బాయ్ కార్తీక్'. నూతన దర్శకుడు రామ్ దేశినా (రమేష్) దర్శకత్వం వహించారు. శ్రీ వైష్ణవి ఫిల్మ్స్ బ్యానర్ పై శ్రీనివాస రావు చింతలపూడి నిర్మించారు. గురువారం మేకర్స్ సినిమాలోని 'పొమ్మంటే..' అనే ఎమోషనల్ పాటను విడుదల చేశారు. హారిస్ జయరాజ్ స్వరపరిచిన ఈ పాట మెలోడీ, ఎమోషన్‌తో ఆకట్టుకుంది. విడిపోవడం వల్ల కలిగే బాధను, తోబుట్టువుల అనుబంధాన్ని అందంగా ప్రజెంట్ చేసింది. రచయిత చంద్రబోస్ మనసుకి హత్తుకునే సాహిత్యం రాశారు. గాయకులు విజయ్ యేసు దాస్, శక్తిశ్రీ గోపాలన్ తమ వోకల్స్‌తో మరింత హార్ట్ టచ్చింగ్‌గా మలిచారు. ఈ పాట చాలా కాలం పాటు నిలిచిపోతుంది. విజువల్‌గా ఈ పాటలో నాగ శౌర్య, శ్రీదేవి విజయ్ కుమార్ మిస్ అండర్ స్టాండింగ్ ద్వారా విడిపోయిన బ్రదర్, సిస్టర్స్‌గా కనిపించారు. ఇది తోబుట్టువుల ప్రేమకు మనసుని కదిలించే సాంగ్ అని చిత్రయూనిట్ తెలిపింది.

Printed, Published & Owned by V. SAI KRISHNAREDDY, Printed at SAI KRISHNA PRINTERS, Door No. 7-7-86/1, Near Collector Chowk, Adilabad (T.S) 504001 Published at H.No. 1-2-125/1, Pithruchaya Nilayam, Shanti Nagar, Adilabad-504001 (T.S) Editor: V. SAI KRISHNA REDDY, RNINO. TELTEL/2012/44706, CELL:7073352171, Email: akshararekhadaily@gmail.com